నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com

విద్యార్థులు క్రీడారంగంలోనూ రాణించాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు క్రీడారంగంలోనూ ప్రోత్సహించాలని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అన్నారు. మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం ఇండోర్ స్టేడియంలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో రాణించే విద్యార్థులు విద్యలోనూ రాణిస్తారని తెలిపారు. అనంతరం అండర్ 9 బాలికల విభాగంలో లట్టాల సాన్వి మొదటి బహుమతి గెలుచుకో వడం రుత్విక ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా అండర్ 13 సింగిల్స్ విభాగంలో లక్ష్య సంహిత గెలవగా ద్వితీయ స్థానంలో ప్రణతి గెలుపొందింది. ఈ కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ చైర్మన్ ముప్పాల వేణు, కెమెరామెన్ సాయి శ్రీరామ్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు



నవతెలంగాణ-ముషీరాబాద్

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడే ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజిల్లా, మండలం, పారిశ్రామిక కేంద్రా ల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. యజమానులకే ప్రభుత్వం వత్తాసు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహామండలి మాజీ చైర్మెన్ పి.నారాయణ, బీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడీ చేస్తున్న భావోద్వేగ మత రాజకీయాలను ఓడిద్దాం

- మేమిద్దరం మాకు ఇద్దరు విధానాలతో దేశ వనరులను మోడీ దోచిపెడుతున్నారు
- దేశ సమర్ధత, ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బీజేపీ ఏజెండా
- సాంస్కృతిక, సామాజిక విశ్లేషకురాలు దేవి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మోడీ చేస్తున్న భావోద్వేగ మత రాజకీయాలను ఓడిద్దామని, దేశ సమర్ధత, ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బీజేపీ ఏజెండా అని సాంస్కృతిక, సామాజిక విశ్లేషకురాలు దేవి అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కన్వెన్షన్‌లో భాగంగా మొదటి రోజు జరిగిన సదస్సులో "భావోద్వేగ మత రాజకీయాలు" అనే అంశంపై ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు, సాంస్కృతిక ప్రముఖులు దేవి ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కన్వెన్షన్‌కు స్వాగత ఉపన్యాసం చేయగా, రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలతో అంబానీ, అదానీలు మేమిద్దరం, మాకు ఇద్దరు అంటూ దేశ వనరులను యథేచ్ఛగా దోచుకుంటున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే ప్రచార అస్త్రాలుగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. హిందుత్వానికి యజమానులు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాదని, దేశ ప్రజలే యజమానులని ఉద్ఘాటించారు. అయోధ్యలో రామ మం దిర అంశం ద్వారా మరో మారు గెలవాలనే మోడీ పన్నా గాలు, ఓట్లు వస్తాయనే ఆశలు కనుమరుగయ్యాయని అందుకే ఇప్పుడు దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులపై ఈడీ, సీబీఐ ద్వారా అరెస్టులు చేసి గెలవాలనే నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. మోడీ 10 సంవత్సరాల కాలంలో తన బ్రాండ్ ఇమేజ్ కోసం కొన్ని కోట్లకు పైగా ఖర్చు చేశారని, అవి దేశ ప్రజల డబ్బు అని అన్నారు. అందుకే దేశంలో ప్రస్తుతం భావోద్వేగ పూరిత మత రాజకీయాలు నడుస్తున్నాయని, దీనిని పౌ రులంతా తిప్పికొట్టాలని మతతత్వ రాజకీయాలకు దేశం లో చోటు లేదని, సర్వ మత సమ్మేళనమే భారతదేశమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్య క్షులు సత్య ప్రసాద్, యుగంధర్, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు స్వప్న, పోలోజు లక్ష్మణ్, షేక్ మహమూద్, మొగిలి లక్ష్మణ్, ఎల్లంకి మహేష్, చిలకరాజు శ్రీను, మార్క పూరి సూర్య, మానస్ కుమార్, చిరంజీవి, రాజేష్, మజీద్, అనిల్, కళ్యాణ్, సుశాంత్, వెంకన్న, శోభన్, రమేష్, తాళ్లపల్లి సురేందర్, శేఖర్, రాధ, రవికుమార్, కిషన్, ఆంజనేయులులతో పాటు 70 మంది జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సదా స్మరణీయుడు బుర్రా లక్ష్మీనారాయణ



- ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలో మంచిని పెంచడానికి, మానవతా విలువల్ని పెంపొందించడానికి బుర్రా లక్ష్మీనారాయణ కవిత్వం, కథలు ఉపయోగపడతాయని ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. బుర్రా లక్ష్మీనారాయణ సంస్మరణ ఆత్మీయ సభ పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో డా. రూప్ కుమార్ డబ్బీకార్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా బుర్రా లక్ష్మీనారాయణకు ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ సాహిత్య రంగంలో చేసిన విశిష్ట కృషి కారణంగా లక్ష్మీనారాయణ సదా స్మరణీయుడని తెలిపారు. రెండు కవితా సంపుటాలు ఆరు కథా సంపుటాలు వెలువరించిన లక్ష్మీనారాయణ సాహిత్యం సమాజంలో నెలకొన్న పెడ ధోరణును చర్చకు పెట్టిందని నరసింహారెడ్డి తెలిపారు. యువతలో వ్యక్తిత్వ వికాసానికి ఆయన రచనలు పరోక్షంగా, ప్రత్యక్షంగా దోహదం చేస్తాయన్నారు. మహిళల పట్ల మర్యాద మన్ననలతో మెలగాల్సిన అవసరాన్ని ఆయన కథలు తెలియజేస్తాయన్నారు. ప్రముఖ విమర్శకులు ఎం. నారాయణశర్మ . ప్రముఖ రచయిత కె.వి.ఎస్. వర్మ .ఈ సభలో ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, గుడిపాటి, జయంతి నాగేశ్వరరావు, రాధాకృష్ణ ప్రభృతులు మాట్లాడారు.

జిల్లాలో భారీగా నగదు పట్టివేత



- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ప్రత్యేక తనిఖీల నేపథ్యంలో ఇప్పటి వరకు రూ.13,75,15,540/- నగదుతో పాటు ఒక కోటి 93 లక్షల 3 వేల 255 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 20,129.25 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ వివరాలను వెల్లడించారు. ఎన్నికల నియమావళిలో భాగంగా 171 మందిపై కేసులు నమోదు చేసి 163 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 348 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 227 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. నగరంలో 2711 లైసెన్సు గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్డ్ రోస్ తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం ఆరు గంటల వరకు గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 2,87,080 నగదు, రూ. 4,08,040 విలువైన వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 38.87 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, నలుగురిపై కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 8 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 6 మందిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. 25 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాల ద్వారా రూ. 2,95,52,720, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,63,83,130, ఎస్.ఎస్.టీ బందాల ద్వారా రూ.15,79,690 నగదు సీజ్ చేసినట్టు చెప్పారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

- 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్లను సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య, గౌలిగూడ అగ్ని మాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ మహ్మద్ ముస్తఫా, లీడింగ్ ఫైర్ మాన్ సునీల్ కేతిరెడ్డి, డీపీఓ జీఎస్ రెడ్డి, ఫైర్ మాన్ డి.దినేష్ ,తిరుమలేష్ తదితరులు ఆవిష్కరించారు. వారోత్సవాలు 14 నుంచి 20 వరకు కొనసాగుతాయన్నారు. వ్యాపార సముదాయాలు, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్, స్కూల్‌లలో అగ్నిమాపక నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు.

సమాజాన్ని మార్చే శక్తి కవులు, రచయితలకు ఉంది



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రచనల ద్వారా సమాజాన్ని మార్చే శక్తికవులు, రచయితలకు ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి అన్నారు. నవ్య సాహితీ సమితి(ఎన్ఎస్ఎస్), నవ్య నాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సుల్తాన్ బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాష నిలయంలో 'వసంతోత్సవం' నిర్వహించారు. వేడుకలకు డాక్టర్. కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వసంతంలో కవులకు, రచయితలకు నూతన ఉత్సాహం కలుగుతుందని పేర్కొన్నారు. ఉగాది లాగానే జీవితం కూడా అన్ని రుచుల సమ్మేళనమని, అందరూ అసూయ, ద్వేషాలను దూరం చేసుకుని జీవితాలను ఆనందమయం చేసుకోవాలన్నారు. ఆయా రంగాలకు చెందిన డాక్టర్. మాదిరాజు బ్రహ్మానందరావు (సాహిత్యం), డాక్టర్.రాధా సారంగపాణి (సంగీతం), డాక్టర్. కళాకృష్ణ (నృత్యం), డాక్టర్.కె. సాగరరావు (విద్య), అచ్చిరాజు జనార్దనరావు (పత్రిక)లకు నిర్వాహకులతో కలిసి డా డాక్టర్.కె.వి.రమణాచారి 'నవ్య ఉగాది' పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పలువురు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ అధ్యక్షుడు వేమరాజు విజయ్ కుమార్, కోశాధికారి యూ. హెచ్. హరినాథ్ బాబు, కార్యదర్శి ఆర్.ఎస్. సుధారాణి, లక్ష్మీమానస, సమన్వయకర్త సుధామల నిష్ఠల తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి రామ్‌నగర్ లంకలో డ్రయినేజీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులు డ్రయినేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానికులు సమాచారం ఇవ్వడంతో అధికారులతో కలిసి డ్రయినేజీ సమస్యను పరిష్కరించామని భవిష్య త్తుతో కూడా ఇబ్బందులు లేకుండా అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శం

- ఐద్వా నగర కార్యదర్శి పి.శశికళ



నవతెలంగాణ-ధూల్‌పేట్

అంబేద్కర్ స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శమని ఐద్వా నగర కార్యదర్శి శశికళ అన్నారు. ఐద్వా ప్రజా నాట్యమండలి కార్వాన్ జోన్ కమిటీల ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయ కోవిదుడు ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమ నాయకుడు, కుల నిర్మూలన కోసం ఎంతగానో కృషిచేసిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయ కులు లావణ్య, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి కళ్యాణ్, కళాకారులు జగదీష్, ఎల్లేష్, ప్రభాకర్, ప్రకాష్, హరి, ప్రేమ్ కుమార్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలపై వైఖరిని స్పష్టం చేయాలి

- తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి



నవతెలంగాణ-ముషీరాబాద్

రానున్న ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్‌తో పాటు వరంగల్, పెద్దపల్లి, నాగర్ కర్నూల్ జిల్లా ఏదో ఒక ఎంపి స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని లేకుంటే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగల సత్తాను చాటుతామని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి కన్వీనర్ పోకల కిరణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోకల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీలోపు కాంగ్రెస్ పార్టీ తమ నిర్ణయాన్ని ప్రకటించాలని లేకుంటే మాదిగల తడాకా చూపిస్తామన్నారు. మాదిగలకు టికెట్లు కేటాయించకపోతే 17 స్థానాల్లో మాదిగలను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామన్నారు. మా ఓట్లతో అధికారంలోకి వచ్చిన పార్టీలు మాదిగలను విస్మరిస్తే సహించబోమన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ వర్గీకరణ సాధ్యం కాదని ఆయన మాదిగ జాతిని తాకట్టుపెట్టి బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు న్యాయం చేసేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల మహాకూటమి సమన్వయకర్త వశపాక నర్సింహ్మామాదిగ, గ్యార శ్రీనివాస్, బీఎస్ రమేష్ , ప్రొఫెసర్ ఏకు తిరుపతి, ప్రొఫెసర్ నతానియల్, తెలంగాణ మాదిగ సంక్షేమ సమితి అధ్యక్షులు గడ్డ యాదయ్య, మహాఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జి.నర్సింహ్మ, సలహాదారులు మాస్టర్ జీ, రాజలింగం, లాయర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు

బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ముషీరాబాద్

బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు పోచగారి నరేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఎస్పీ పార్టీ నుంచి ముషీరాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పోచగారి నరేందర్ తో పాటు,రాష్ట్ర నాయకులు పుట్టల శైలజ రాష్ట్ర మహిళా కన్వీనర్, మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్, బండారి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రజిత జిల్లా ఉమెన్ కన్వీనర్, పరమేశ్వర్ ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు, రహీం భాయ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, విశ్వనాథ్ మహారాజ్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు, నరసింహ బోలక్ పూర్ డివిజన్ అధ్యక్షులు, ఐయుబ్ ఆబాద్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముషీరాబాద్, దుర్గాప్రసాద్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రామ్ నగర్, రవీందర్ రెడ్డి కంటెస్టెడ్ కార్పొరేటర్ బాగ్ లింగంపల్లి, ఆర్ రవి రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, క్రాంతి కుమార్,నసీరుద్దీన్, అజయ్ లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను తన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ యువ నాయకులు సాయి అవినాష్ అనంతరం తన చెల్లి వివాహానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆర్ఎస్ఎస్ - బీజేపీ

- సీఐటీయు జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

అంబేద్కర్ ఆశయాలను ఆర్ఎస్ఎస్ - బీజేపీ సమాధి చేసేందుకు కుట్రలు చేస్తుందని సీఐటీయు సౌత్ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయు సౌత్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతినీ పురస్కరించుకొని సంతోష్ నగర్ సీఐటీయు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ రాష్ట్రంలో ఏర్పడేటువంటి హిందూ రాష్ట్రం ఏర్పడితే దేశ సమైక్యతకు గొడ్డలి పెట్టు అని అంబేద్కర్ ఆనాడే చెప్పారన్నారు. కుల నిర్మూలన కోసం అంబేద్కర్ పనిచేస్తే అందుకు భిన్నంగా ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ చాతుర్వర్ణ వ్యవస్థను కోరుతున్నదన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ఫాసిస్టు సిద్ధాంతం వారి లక్ష్యం విభజనవాదం, హిందూ రాజ్యస్థాపన, ఏక సంస్కృతి, మధ్యయుగాల నాటి విధానాలను పునరుద్ధరణే వారి ధ్యేయమన్నారు. నేడు అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్- బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు అంబేద్కర్ భావజాలం, ఆచరణకు పెద్ద ఆటంకంగా, సవాల్‌గా మారాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయ కోవిదుడన్నారు. ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, సామాజికోద్యమ నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, లాలమ్మ, ప్రసాదు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మా టైటిల్ కాపీ కొట్టారు

- ఫిలిం ప్రొడ్యూసర్ కర్మికొండ నరేంద్ర

నవతెలంగాణ-అంబర్‌పేట



కుబేర సినిమా టైటిల్‌ను కాపీకొట్టి సినిమా తీయడం అన్యాయమని ఫిలిం ప్రొడ్యూసర్ కర్మికొండ నరేంద్ర ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుబేర సినిమా టైటిల్‌తో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్‌లో టైటిల్ రిజిస్టర్ చేసుకున్నారు. ఇప్పటికే సినిమా షుటింగ్ పూర్తిచేసుకుని డబ్బింగ్ దశలో ఉందన్నారు. తాజాగా వేరే వాళ్లు తాము రిజిస్టర్ చేసుకున్న టైటిల్‌ను కాపీకొట్టి ఇటీవల సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారని ఆరోపించారు. కాపీటైటిల్‌తో శేఖర్ కమ్ముల అనే డైరెక్టర్ ఈ సినిమాకు దర్శకత్వం లో తమిళ్ సినిమా హీరో ధనుష్ హీరోగా కుబేరా సినిమా తీస్తున్నట్టు తమకు తెలిసిందన్నారు. ఈ విషయమై ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఫిర్యాదు చేస్తే వాళ్ళ నుంచి ఎలాంటి స్పందన రాలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో తాము హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. మేము రిజిస్టర్ చేసుకున్న టైటిల్‌తో సినిమా తీయడం కరెక్ట్ కాదన్నారు. మా టైటిల్‌ను కాపీ కొట్టడం.. మా టైటిల్ తో సినిమా తీయడం అనేది బాధాకరమన్నారు. ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వాళ్లు కూడా తమ టైటిల్‌ను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ అనే బ్యానర్ వాళ్ళకి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేస్తే ఎలాంటి స్పందన లేదన్నారు. తాము కోర్టును ఆశ్రయించామని, అవసరమైతే తాము ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమన్నారు. ఇప్పటికైనా స్పందించి మా టైటిల్ మాకే వర్తించేలా ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ చర్యలు తీసుకోవాలని నరేంద్ర కోరారు.

విద్యార్థులకు మెమొంటోల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డీఈవో ఆర్.రోహిణి మెమొంటో, ప్రశంసాపత్రాలను అందించారు. జనవరి 18, 19 తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన ఏడు మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతియేటా పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర సాంకేతిక మండలం రాజ్యస్థారియా బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైజ్ఞానిక్ ప్రదర్శనను విజయవంతం చేసిన డీఎస్‌వో ధర్మేందర్ రావ్‌ని డీఈవో అభినందించారు. అనంతరం డీఎస్‌వో ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంపొందించేందుకు, వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. జూనియర్ కేటగిరిలో విజేతలుగా హిఫ్జా సుల్తానా, మహిరా కౌసర్, (సారా ఫాతిమా గైడ్ టీచర్, నియో రోసరీ హై స్కూల్, గోల్కొండ మండలం), వివేకానంది విమల్ (అక్షత్ గైడ్ టీచర్, జీహెచ్ఎస్ గౌలిగూడ), వంశీ, అభిరామ్ (చందన, గైడ్ టీచర్, జీహెచ్ఎస్ ఎన్‌బీటీ నగర్), నూతన్ శ్యామ్ (కె.రేవతి గైడ్ టీచర్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్) నిలిచారు.

సీనియర్ కేటగిరీలో విజేతలు భారత్ ముప్పళ్ల జెట్టి రోషన్, శ్రాగవి, హిట్టి ప్రేక్షా (సుధా శ్రీనివాసన్ గైడ్ టీచర్ సిస్టర్ నివేదిత హై స్కూల్ అమీర్‌పేట్), వి.ఆశిష్ రాయల్ (రచన రామన్ గైడ్ టీచర్, పి ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్), సత్యసాయి కౌశిక్, (ఫారాజానా బేగం, గైడ్ టీచర్, సుజాత హై స్కూల్, నాంపల్లి) నిలిచారు. టీచర్ టీఎల్ఎం కేటగిరీలో సుధా శ్రీనివాసన్, సిస్టర్ నివేదిత స్కూల్, సెమినార్ కేటగిరీలో.. హఫ్సా షహ యిదా (ఫారాఖాన్, గైడ్ టీచర్ సన్ రైస్ హైస్కూల్, ఆసిఫ్‌నగర్) నిలిచారు.

17న శ్రీరామనవమి శోభాయాత్ర..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

17న శ్రీరామనవమి శోభాయాత్రకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రావాలని భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్ రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి పిలుపునిచ్చారు. సోమవారం బాహెతి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 17న సీతారాంబాగ్ ఆలయంలో సీతారామ కళ్యాణం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్ర సీతారాంబాగ్ నుండి మొదలై మంగళహాట్, ధూల్‌పేట్, జాలి హనుమాన్, పురానాపూర్, జుమ్మా రాత్ బజార్, చూడి బజార్, బేగంబజార్ ఛత్రి, సిద్ధం బజార్, శంకర్ షేర్ హోటల్, గౌలిగూడ చెమాన్, కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ స్వామి శ్రీ చైతన్య ఆనంద మహారాజ్ జీ పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు అధికారులు, విద్యుత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు యాత్రకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు వైకుంఠం, నారాయణ, నరసింహ, మనోజ్ జైస్వాల్, నరేందర్, డాక్టర్ మోహన్ గుప్తా, రాజేష్, వినోద్, అశోక్, నవీన్, మురళి ,అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నాళ్ళు మా నీటి కష్టాలు..ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను విస్మరించడం తగదని ఖైరతాబాద్ నియో జక వర్గంలోని పలువురు స్థానిక ప్రజలు ఆవేదన చెందుతు న్నారు.ఈ సమస్యపై వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ సమక్షంలో అధి కారులను ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని నిలదీశారు. డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటిం చిన కార్పొరేటర్ మన్నే కవితారెడ్డి అధికారు లతో మాట్లాడారు. వేసవికాలం పేదలకు నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్లు పంపిం చాలని అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని లాల్‌బజార్‌కి చెందిన పలు వురు సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి శ్రీ గణేష్ పార్టీలోకి ఆహ్వానించారు. మురళి ముది రాజ్, భక్తవత్సలం, మధు, నగేష్ గౌడ్, రాజేందర్ సింగ్, సాయి యాదవ్,శివ, భరత్, ఆనంద్ జైన్‌తో పాటు పలువురు ఉన్నారు. శ్రీ గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాలనీ సంక్షేమ సంబంధించిన వారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకమన్నారు. తనను ఈసారి భారీ మెజార్టీతో గెలిపిస్తే తాను కూడా కంటోన్మెంట్ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు.

డివైడర్‌ను ఢీకొట్టిన వాహన చోదకులపై కేసు

నవతెలంగాణ-బంజారాహిల్స్



నిర్లక్ష్యంగా కారు నడిపడమే కాకుండా డివైడర్‌ను ఢీకొట్టి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన కారు యజ మానిపై కేసు నమోదు చేసిన ఘటన వెస్ట్‌జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదా రుడు నిర్లక్ష్యంగా కారు నడుపుతూ విద్యుత్ స్తంభానికి ఢీకొట్టాడు. వెంటనే విద్యుత్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

బీజేపీ మ్యానిఫెస్టోలో బీసీల ఊసేక్కడ : జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ ప్రకటించిన ఎన్నికల మేని ఫెస్టోలో బీసీల ఊసే లేకపోవడం బాధాకరమని బీసీ సంక్షే మ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. జనాభాలో సగానికి పైగా బీసీలున్న స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి నేటి వరకు 76 సంవత్సరాలుగా బలహీన వర్గాల వారు తీవ్ర అన్యాయానికి గురవుతూనే ఉన్నా రు. బలహీ న వర్గాల చిరకాల ఆకాంక్ష అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు,కులగణన బీసీల అభివృద్ధికి సంభందించిన అంశాలేమి లేకపోవడం బీసీలకు తీరని అన్యాయమేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం

- గడప గడపకు పజ్జన్న ప్రచార కార్యక్రమం

నవతెలంగాణ-ఓయూ



పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్ర మంలో భాగంగా బౌద్ధ నగర్ డివిజన్ పార్సి గుట్టలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్క రించి ఎన్నికల ప్రచార కార్యక్ర మాన్ని సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ ప్రారం భించారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మహి ళలు మంగళ హారతులతో పద్మారావు గౌడ్‌కు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. సంజీవపురం, అశోక్‌నగర్, మధురనగర్‌లతో పలు బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లను పద్మారావుగౌడ్ అభ్యర్థించారు. అటు ఓటర్ల నుండి పద్మారావుగౌడ్‌కు ప్రజాదరణ తో పాటు అనూహ్య స్పందన వచ్చింది. గత పది సంవత్సరాలలో సికింద్రాబాద్ నియో జకవర్గాన్నిఅన్ని విధాలుగా అభివృద్ధి చేశానని పద్మారావుగౌడ్ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు సామలహేమ, కంది శైలజ, లక్ష్మీప్రసన్న, రాసురిసునీత, యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్‌గౌడ్, కిరణ్‌గౌడ్, స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు విజయకుమార్

- వృత్తికి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ఉద్యోగ సంఘాల నేత విజయ్‌కుమార్ : అధ్యక్షుడు జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నికల్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి శీలం విజయ్ కుమార్ గ్రేస్ మార్గరెట్ షష్టిపూర్తి జయంతి కార్య క్రమాన్ని ఓయూ నాన్‌టీచింగ్ హోమ్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. షష్టి పూర్తి ఉత్సవాన్ని ఆయన కు టుంబ సభ్యులు ఓయూ ఉద్యోగ సం ఘాల నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఓయూ ఎన్జీవోఎస్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు విజయ కుమార్ అని నిత్యం తన ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడుతూ, వారి సమస్యలపైన రాజీలేని పోరాటం చేస్తూ అందరివాడుగా మన్నలు పొందిన వ్యక్తి విజయ్ కుమార్ అని అన్నారు. ఒకపక్క వృత్తిలోనే రాణిస్తూ మరొకవైపు ఉద్యోగ సంఘాల నేతగా పేరుపొందుతూ కుటుంభ సభ్యుల, ఉద్యోగుల, అధి కారుల, మన్ననలు పొందటం అది ఆయనకే సాధ్యమన్నారు. ఓయూ మూడు ఉద్యోగ సంఘాల నేతలు ప్రతినిధులు కాంట్రాక్ట్ టైం స్కేల్ ఉద్యోగులు విజయకుమార్ కుటుంభ సభ్యులు బంధు మిత్రులు, ఘనంగా ఘనంగా విజయ్ కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్ర మంలో ఓయూ మూడు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అక్బర్ బేగ్, నాగరాజారావుబ్, జలీల్, ఎగ్ బాల్ , రాజేశ్వరరావు , మల్లేష్ , యూసుఫ్ , శంకరయ్య , భీమయ్య , అశోక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరి పరుగు ఆర్గానిక్ వైపు : సినీ నటి హిమజ

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రస్తుత సమాజంలో తినే ఆహారం విషయంలో ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా ఆర్గానిక్ ఆహార పదార్థాల వినియోగం పెరిగిం దని, ఇది చాలా మంచి పరిణామమని సినీ నటి హిమజ అన్నారు. సోమవారం ప్రకృతి సంస్థ తొలి వార్షికోత్సవ వేడుకలు ఎస్ఆర్‌నగర్‌లో వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై సంస్థ వెబ్‌సైట్‌తో పాటు మొబైల్‌యాప్‌ను ఆవిష్కరించి ప్రసంగిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యావసర వస్తువులతో పాటు తినే ఆహార పదార్థాలు, పండ్లలో విపరీతమైన క్రిమిసంహారక మందులు వాడటం వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని, ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఉత్పత్తులు ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రకృతి సంస్థ సీఈవో రాం ప్రసాద్ మాట్లాడుతూ తమ రిటైల్ స్టోర్లు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలలో కూడా ఉన్నాయని ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగించే వినియోగదారులతో పాటు వాటిని విక్రయించే రైతులకు, డీలర్లకు ఉపయోగపడే విధంగా మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించామన్నారు. మరో ఏడాదిలో 100కి పైగా విలేజ్ మార్ట్‌లను తెరవబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జబర్దస్త్ నటులు దొరబాబు, రైజింగ్ రాజు, శాంతి స్వరూప్‌లు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు జాఫర్, సాదిక్ షేక్, మనుగోలు సురేష్, శ్రీనాథ్‌రెడ్డి, అమృశ్రీ, నర్మద, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుసినీ డ్రైవర్ అసోసియేషన్ సభ్యుల ఎన్నికల్లో కార్మిక సంఘాల నాయకులు గెలుపు

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలుగుసినీ డ్రైవర్ అసోసి యేషన్ సభ్యుల ఎన్నికల్లో కార్మిక సంఘాల నాయకులు గెలు పొం దారు. అనంతరం అధ్యక్షులు బి.సీ తారాం కార్మిక సంఘాల నాయకు లకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు మోషన్ పిక్చర్స్ వెబ్ సిటీ స్ డిజిటల్ డ్రైవర్స్ యూనియన్ సెక్రటరీ మేఘల్ మహే భూబ్ భాష, క్యాషియర్ కె. వెంకటేశ్వర్లు, తెలుగు సినిమా టీవీ వెహికిల్ అసోషియేషన్ అధ్యక్షులు ఎస్ కె.హనీప్, కోశాధికారి.టి భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, మాతృమూర్తి అనసూయ, బంజారా హిల్స్‌లోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఓయూలో తెలంగాణ ప్రజా పార్టీ ఆవిర్భావం

- త్వరలోనే విధివిధానాలు ఖరారు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం పు నాదిగా తెలం గాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆధ్వ ర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల బద్రి అధ్యక్షతన తెలంగాణ ప్రజా పార్టీ ఆవిర్భావం చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశానికి ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ప్రొఫెసర్ ప్రభం జన్ యాదవ్, రాయ దాసరాయ్, ప్రొఫెసర్‌రామకృష్ణ, డాక్టర్ నలిగంటి శరత్ చమార్, ఎస్.వి.రావులు పాల్గొని ప్రసంగించారు. వారు మాటా ్డుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా సమాజానికి సేవ చేయా లనుకునే నాయకులకు రాజకీయ అవకా శాలు రావటం లేదని, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన అనేకమంది ఉద్య మకారులకు ఏ ఒక్క రాజ కీయ పార్టీ కూడా పాలనావ ర మైన అవకాశాలు కల్పించలేదన్నారు. ఎన్నికల సమయం లో డబ్బున్న వారికే పోటీ చేసే అవకాశాలు కల్పిస్తున్నారు. డబ్బు రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుని, ప్రతి ఎన్నికలలో కోట్లాది రూపా యలను ఖర్చు చేస్తు న్నారని రాజకీయం అంటే వ్యాపారంగా మారి పెట్టుబడిగా కోట్లాది రూపాయలను ఎన్నికల నిబంధనలకు విరు ద్ధంగా ఖర్చు చేసి గెలిచాక రెట్టింపుగా సంపాదిస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్టీలకు భిన్నంగా



ప్రజలలో చైతన్యం కోసం ఏర్పడుతున్న ఈ నూ తన రాజకీయ పార్టీకి తెలంగాణ ప్రజల మద్దతు కోరుతు న్నట్లుతెలిపారు.త్వరలోనే పూర్తిస్థాయిలో కార్యవర్గాన్ని , పార్టీవిధి విధానాలను, కార్యాచరణను ప్రకటిస్తా మన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షులుగా కంచర్ల బద్రి, కార్యవర్గ సభ్యులుగా పుట్టా రం జిత్, మొక్క ఉపేందర్, చీరాల వంశీ తదితరులను నియ మించారు. ఈ పార్టీకి సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ వివిధ విద్యార్థి సంఘాలు సంఘీభావాన్ని ప్రకటించారు.డిబిఎస్‌ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ కన్వీనర్ స్వామి, మాదిగ రా జ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు నవీన్ రాజు, రాష్ట్ర నిరుద్యోగ సమితి అధ్యక్షులు చుంచు కుమారస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్, స్వాతి, టిఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ల అజయ్, కంభంపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-ఓయూ



జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంద ర్భంగా సోమవారం తార్నాకలోని బహిరంగ స్థలాలు బస్‌స్టాండ్స్, రైల్వేస్టేషన్, పార్క్స్, మార్కెట్స్, మురికి వాడలలాలో అగ్నిమాపక కేంద్రం మౌలాలి స్టేషన్ వారి ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. మౌలాలి అగ్నిమాపక కేంద్ర అధికారి కె.రామకృష్ణ రెడ్డి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు, అగ్ని ప్రమాదాలు జరగ కుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మనకు అందుబాటులో ఉన్న పోర్టబుల్ ఫైర్ ఎక్స టింగుషర్స్‌ను ఉపయోగించి ప్రాథమిక స్థాయిలోనే ఉన్న అగ్ని ప్రమాదాలను ఏ విధంగా నివారించాలో వివరించారు. అగ్నిమాపక సాధనల అవశ్యకత గురించి వివరిస్తు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సమయస్ఫూర్తితో చేయాల్సిన, చేయకూడని వాటి గురించి వివరించారు. అగ్నిమాపక కేంద్రాల టెలిఫోన్ నంబర్ల అవశ్య కత గురించి చెప్పుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్నిప్రమాదం సంభవిం చినప్పుడు కంట్రోల్ రూమ్‌కు గాని లేదా స్థానికంగా ఉన్న అగ్నిమాపక కేంద్రంకు కాల్ చేసినప్పుడు కంగారు పడకుండా తెలియజేయాల్సిన వివరాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రా ధికారి కె.రామకృష్ణారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాదిగ నవనిర్మాణ సమితి ఓయూ జేఏసి ఆధ్వర్యంలో బస్సుయాత్ర



- బీజేపీ అధికారంలోకి వస్తే అంతర్యుద్ధం.. నగేష్

నవతెలంగాణ-ఓయూ

ఓట్ ఫర్ కాంగ్రెస్ సేవ్ డెమోక్రసీ సేవ్ కానిస్టి ట్యూషన్ అనే నినాదాలతో బీజేపీ ప్రజాస్వామ్య విధ్వం సాన్ని అడ్డుకుందాం బీఆర్ఎస్ అవినీతిని ఎండగడదామని మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్ పిలుపునిచ్చారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో అంతర్యుద్ధం జరుగుతుందని, 400 సీట్ల గెలు వాలంటూ బీజేపీ పూర్తి మెజారిటీ సాధించి రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఈ నేపథ్యంలో భారత ప్రజాస్వామ్యను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకొని దేశంలో ప్రజాస్వామ్య పరిపాలన కోసం పతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 22వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్త వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి నగేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో బీజేపీ రూపంలో భారత ప్రజా స్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని, బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై కాషాయపు నీడలు కమ్ముకుంటు న్నాయని రాజ్యాంగం చాటుతున్న లౌకికత్వం సామాజిక న్యాయం సమాఖ్య వ్యవస్థ ఆర్థిక సౌలమ్మన అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి అంతం చేయాలని చూస్తుందన్నారు. బిజెపి 10 ఏండ్లు అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఇప్పుడు తన రాజకీయ ప్రయోజన కోసం మాత్రమే వర్గీకరణ ఎజెండా ముందు పెట్టి మాదిగల అందరిని మోసం చేయాలని మరొకసారి పన్నాగం పన్నుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మాదిగలు బీజేపీ ,మోడీ, కుటిల రాజకీయాలను తెలుసుకొని కాంగ్రెస్‌కి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేసి ప్రజలను చైతన్యం చేస్తామని ఇండియా కూటమి అధికారం వచ్చేలా ప్రజలు దీవించాలని దీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీ జాక్ శివ లెనిన్ రాజు పీడీఎస్‌యూ ఉదయ్ ఏఐఎస్ఎఫ్ స్వాతి ఎన్ఎస్‌యూఐ వికాస్యాదవ్ స్వాతి ఎన్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బీఆర్‌ఎస్ జెండా మళ్లీ ఎగురుతుంది : ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి

- కంటోన్మెంట్ ప్రజలంతా నివేదితకు అండగా నిలవాలి
- ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీ మళ్లీ జెండా ఎగరుతుందని కం టోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమ వారం మధ్యాహ్నం బోయినపల్లిలోని మ ల్కాజగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యా ంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి మాజీ సభ్యులు పాండుయాదవ్ లోకనా థం, అనిత ప్రభాకర్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కంటోన్మెంట్ ప్రజలకు బీఆర్‌ఎస్ పా ర్టీపై నమ్మకం ఉందని, ముఖ్యంగా సాయ న్న చేసిన అభివృద్ధి పనులు ఇక్కడి ప్రజలు మర్చిపోరని, వారి కుటుంబానికి కూడా అండగా ఉంటామన్నారు. కంటోన్మెంట్‌లో బీఆర్‌ఎస్ ముందంజలో ఉందని ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లడిగే హక్కు లేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా సికింద్రా బాద్ కంటోన్మెంట్‌లో కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కంటోన్మెంట్ లో మరోసారి గులాబీజెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలకు నమ్మే స్థితిలో ఇక్కడి ప్రజలు లేరని పేర్కొన్నారు కార్యకర్తలు నాయకులు అం దరూ ఏకతాటిపై ఉండి అభ్యర్థి నివేదిక గె లుపు కోసమే పనిచేస్తున్నారన్నారు. అనం తరం మల్కాజగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 30 ఏండ్ల శాసన సభ్యుడిగా పని చేసిన సాయన్న కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని గుర్తుచేశారు. సాయన్న చేసిన సేవలకు గుర్తుగా ఆయన కుమార్తె నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ తను తన తండ్రి వల్లే ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, తనకు మద్దతు ఇవ్వాలని తన గెలిపించాలని కోరారు.

నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించిన మైనంపల్లి

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తిరుమలగిరి లాల్‌బజార్‌లో నూ తనంగా ఏర్పాటైన పార్టీ కార్యాలయాన్ని మల్కాజగిరి పార్ల మెంటు కాంగ్రెస్ ఇన్‌చార్జి మైనంపల్లి హను మంతరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆయనతో పాటు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు హాజరయ్యారు. హనుమంత రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ పుంజు కుందని, జరగనున్న ఎన్ని కలలో పార్టీ సత్తా చూపిస్తుందన్నారు. ఈ క్రమంలో కంటోన్మెంట్ నియోజక వర్గానికి చెందిన పలువు సీనియర్ నాయకులు పాల్గొ న్నారు. అంతకు ముందు అభ్యర్థి శ్రీగణే ష్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన తనకు కార్య కర్తలు ఆదరిస్తున్నారని, తాను గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. చేస్తానని చెప్పారు.

ఈటల గెలుపు కోసం కార్పొరేటర్ ప్రచారం

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకోసం కార్పొరేటర్ హబ్సిగూడ డివిజన్ కాకతీయనగర్, మధురానగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మహిళా మోర్చా నాయ కురాలు రాగిలతా రెడ్డి, గీతా , లక్ష్మి మహిళా నాయకురాలు కలిసి ఈటల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు.

అందంతో ఆత్మ విశ్వాసం పెంపొందుతుంది

- సినీ నటి హరితేజ

నవతెలంగాణ-బంజారాహిల్స్



బ్యూటీ రంగంలో రోజురోజుకు టెక్నా లజీ బాగా పెరిగిందని, ఇది శుభపరిణామ మని సినీనటులు హరితేజ, నవ్యస్వామి అన్నారు. నగరంలో అమోఘ అల్యూర్ సం స్థ డ్రైబై పేరుతో ఏర్పాటు చేసిన లగ్జరీ బ్యూ టీబార్‌ను సోమవారం అతిథులుగా హాజ రై ప్రారంభించారు. వారు మా ట్లాడుతూ నగర మహిళలు తమ అందానికి మెరుగులు దిద్దు కోవడానికి ఎంత ఖర్చు అయినా పెట్టేందుకు సిద్ధమ వుతున్నారని, కానీ పెరిగిన టెక్నాల జీతో ప్రస్తుతం తక్కువ ఖర్చుతోనే బ్యూటీ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు. కొన్ని కాస్మోటిక్ సర్జరీలకు ముంబై, చెన్నై వెళ్ళాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఎంత పెద్ద సర్జరీ అయినా హైదరాబాద్‌లోనే అవుతు ందని, నగరంలో ఇప్పుడు ప్రపంచ స్థాయి సేవలు అందుతున్నాయన్నా రు. నిర్వాహకు లు అమోఘ సుంకర మాట్లాడు తూ ఇది తమ కు నగరంలో రెండో బ్రాంచి అని త్వర లోనే నగర వ్యాప్తంగాపెద్ద ఎత్తున బ్రాంచీలు తెరి చేందుకు ప్రయత్ని స్తున్నా మ న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బుల్లి తెర నటులు తోపాటునటినిహారికా సూద్, స్పోర్ట్స్ యాంకర్‌నేహ, ఆర్‌జే, రవళి పాల్గొన్నారు.

కూల్చివేత వ్యర్థాల తొలగింపునకు ఫైడ్ సర్వీస్

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను డోర్-స్టెప్ నుండే తొలగించు సేవలను (ఫైడ్ సర్వీస్) అంది స్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. హైద రాబాద్ నగర పౌరులు తమ భవన నిర్మాణం, పునరుద్ధరణ మరియు మరమ్మత్తు నుండి ఉత్ప న్నమయ్యే (సీఅండ్‌డీ) వ్యర్థాలను డోర్ స్టెప్ నుండి తరలించేందుకు జిహెచ్ఎంసి ఆమోదిం చిన ఏజెన్సీలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇందుకుగాను GHMC website www.ghmc.gov.in, My GHMC App సదుపాయాల ద్వారా పొందవచ్చు.

సర్కిల్స్ వారీగా నోట్ ఫ్రీ నెంబర్లు: - 2-ఉప్పల్, 3- హయత్‌నగర్, 4-ఎల్‌బి నగర్, 5- సరూర్‌నగర్, 6- మలక్‌పేట్, 7-సంతోష్‌నగర్, 16-అంబర్‌పేట్, 19-యూసుఫ్‌గూడ, 20- శేరిలింగంపల్లి, 21-చందానగర్, 22 ఆర్‌సి పురం మరియు పఠాన్ చెరు, 23-మూసాపేట్, 24-కూకట్‌పల్లి, 25- కుతుబుల్లాపూర్, 26-గాజులరామారం సర్కిల్స్ కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800-120-1159, వాట్సాప్ నెంబర్ 9100927073, - 8- చంద్రాయణ గుట్ట, 9-చార్మినార్ 10-ఫలక్ నూమ, 11-రాజేంద్రనగర్, 12-మెహదీపట్నం, 13-కార్వాన్, 14-గోషామహల్, 18-జూబ్లీహిల్స్, 1- కాప్రా, 15-ముషీరాబాద్, 17- ఖైరతాబాద్, 27- అల్వాల్, 28-మల్కాజ్ గిరి, 29-సికింద్రాబాద్ 30- బేగంపేట్ సర్కిళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్లు 1800-203-0033, వాట్సాప్ నంబర్ 7330000203. ఏజెన్సీల సేవలను వినియోగించుకోవాలి: నగర పౌరులు వారి సీ అండ్ డీ వ్యర్థాలను తమ ప్రాంగణంలోని గేట్‌కు సమీపంలో నిల్వ చేసి, ఏదైనా ఒకదాని ద్వారా వాటిని ఎత్తివేయడానికి అభ్యర్థనను పంపి సంబధిత నగదును జీహెచ్ఎంసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ వారికి చెల్లించాల్సి ఉంటుంది. వారు అవసరమైన వాహనాలను పంపించి వ్యర్థాలను తీసుకెళ్తారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

అర్ధరాత్రి బెదిరించి డబ్బులు వసూలు.. నిందితులు అరెస్ట్

నవతెలంగాణ-ఓయూ



అర్ధరాత్రుల్లో రోడ్లపై సంచరిస్తూ ఒంటరిగా ఉన్న వారిని బెదిరించి డబ్బు, నగలలో పరారై జల్సాలకు పాల్పడుతున్న ఐదుగురిని లాలాగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సోమవారం లాలాగూడ పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్ వివరాలు వెల్లడించారు. మల్కాజ్‌గిరిలో బీజేఆర్ నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ తౌసిఫ్ లియాస్ గోడా(19) అనే యువకుడు మ ద్యం, గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసైన తౌసిక్తో పాటు తన నలుగురు స్నేహితులు (మైనర్లు) అర్ధరాత్రుల సమయాల్లో రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తూ తిరుగుతుంటారు. ఈజీ మనీకి అలవాటు పడ్డారు. అర్ధరాత్రుల సమయాల్లో ఒంటరిగా ఉండే వాళ్లను టార్గెట్ చేసుకొని వారిని బెదిరించి డబ్బు, నగలు లాక్కొని ఉడాయిస్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తార్నాకలోని గణేష్ టెంపుల్ సమీపంలోని బస్టాండ్‌లో దమ్మాయి గూడకు చెందిన వీరేంద్ర నాయుడు అనే వ్యక్తి ఒంటరిగా నిలబడ్డాడు. ఈ క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలపై మహ్మద్ తౌసిర్తో పాటు తన నలుగురు స్నేహితులు అతని వద్దకు వెళ్లారు. అతన్ని బెదిరింపులకు గురి చేసి గోల్డ్ చైన్, సెల్‌ఫోన్ లాక్కొని పరారైయ్యారు. దీంతో బాధితుడి ఫిర్యా దు మేరకు కేసు నమోదు. చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్ పర్యవేక్షణలో క్రైమ్ ఎస్ఐ నాగరాజు నేతృత్వంలో సీసీ పుటేజీల ఆధా రంగా కేసును చేదించి రెండ్రోజుల్లో నిందితులను పట్టుకు న్నారు. ఐదుగురిని ఆదివారం అదుపులోకి తీసుకొని సోమవారం తౌసిఫ్ రిమాండ్‌కు, మైనర్లు జువైనల్ హోమ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి ఒక (10గ్రాములు) గోల్డ్‌చైన్, సెల్‌ఫోన్, రెండు బైకులు స్వాధీనం చేసుకు న్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్, చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, లాలాగూడ పోలీసులను అభినందించారు.

వివక్షేత చూపిన పార్టీలకు బుద్ధి చెప్తాం : మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగ కులస్తులకు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు కేటాయించడంలో వివక్షత చూపిందని, ఎన్నికల్లో తమ కులస్తుల సత్తా చూపిస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం నియోజకవర్గంలోని బాలంరాయిలోని లీప్యాలెస్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి మాదిగలకు రెండు పార్ల మెంట్ స్థానాల్లో టికెట్లు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాత్రం తమ కులస్తుల నియోజకవర్గాల్లో కూడా మాలలకు అవకాశం ఇచ్చి తమను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. మొదటి నుంచి మాల కులస్తులు వ్యతిరేకంగా ఉన్నారని, వారిని బీఆర్ఎస్ ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మాదిగ కులస్తులకు చైర్మెన్ పోస్టులు ఇస్తామని కార్పొరేషన్ చైర్మెన్ పోస్టులు ఇస్తామని ఆశపెడుతుందని, అసెంబ్లీలకు పార్లమెంట్లకు పంపించకుండా ఏ లాంటి అవకాశం ఇవ్వకుండా చైర్మెన్ పోస్టులు ఇస్తామని ఆశ పెట్టడం తాను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి పట్టణంలోనూ కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను తిరగనీయకుండా గోబ్యాక్ చేస్తామన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో తమ కులస్తులకు ఒకరికి అవకాశం ఇవ్వాలని పార్టీకి విజ్ఞప్తి చేశారు. బిజెపి పార్టీ కీ తాము మద్దతు ఇచ్చినందుకు రెండు స్థానాల్లో అవకాశం ఇచ్చి ందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా తమ కుల స్తులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీ కిషన్, హజిత్ కళ్యాణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఆరోగ్యమే మహాభాగ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన థి జిమ్ షార్క్, జిమ్, ఫిట్ ఫ్రైడ్ , ఫిట్నెస్ సెంటర్‌ను బన్నాల గీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిమ్, న్యూట్రిషన్ ఫిట్ ఫ్రైడ్ జిమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల ఎంతో అవగాహన ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఏదైనా సాధించగలరని ఆరోగ్యమే మహాభాగ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు కీర్తి నాయుడు, రవి రాథోడ్, శ్రీవిష్ణు, న్యూట్రిషన్ ఫిట్ ఫ్రైడ్ సీఈవో శశాంక్, బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, అశోక్‌చారి, రామ్‌రెడ్డి, శ్యామ్, బాలు, అతిశేష్ రాథోడ్, వీరేందర్, తదితరులున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com



చర్లపల్లి డివిజన్ నాయకులు వెనుగంటి విజయ్ కుమార్ తండ్రి వెనుగంటి వెంకటేష్ దశదిన కార్యక్రమానికి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై నివాళులర్పించారు. ఆమె వెంట డివిజన్ నాయకులు బాల్ రెడ్డి, నర్సింహ వంశరాజు, వెంకట్ రెడ్డి, శేఖర్ నాయక్, నవనీత, సంధ్య, నిర్మల తదితరులున్నారు. నవతెలంగాణ, కాప్రా

ఆస్పత్రిలో రక్త పరీక్షల సమయం పెంచాలి

- సూపరింటెండెంట్‌కు సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-ఘట్కేసర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకే రక్త పరీక్షలు చేయడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వైద్యాధికారులు రక్త పరీక్షల సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పెంచాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ కోట్యా నాయక్‌కు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఘట్కేసర్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగిందన్నారు. రోగులు రక్త పరీక్షలు చేయడానికి ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నా మధ్యాహ్నం రెండు గంటల వరకే పరీక్షలు చేస్తుండడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల రోగులకు టెస్టులు నిర్వహించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కె. చంద్రమోహన్ పాల్గొన్నారు.

శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయ నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సోమవారం శ్రీ నల్లపోచమ్మను దర్శించుకుని శీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్, కాలనీ అధ్యక్షుడు బుచ్చన్నగారి శ్రీకాంత్, మహేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీను, తోటకూర సురేష్ రెడ్డి, నరసింహారెడ్డి, చంచురెడ్డి, రామకృష్ణ, భాను, బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బాల్ నరసింహ, గోపాల్ యాదవ్, లింగంనాయక్ కరీం, నరసింహ, వెంకట్ రెడ్డి ,నవనీత, నిర్మల, సంధ్య, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలి



- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాతగుప్తా

నవతెలంగాణ-అల్వాల్

ఆర్యవైశ్యులు వ్యాపార అభివృద్ధి కాకుండా రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత గుప్తా సూచించారు. సోమవారం అల్వాల్ పట్టణ పరిధిలోని అల్వాల్ హిల్స్‌లో ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని, ఆర్యవైశ్యులు ఏ పార్టీ తరఫున నిలబడినా వారికి మద్దతు తెలపాలన్నారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా ఎదగకుండా ఇతర ఉన్నత కులాల వాళ్ల అనగదొక్కుతున్నారని ఆరోపించారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా ప్రోత్సహించాలని సూచించారు. తనకు సన్మానాలు, పూలదండలు వద్దని, తన కోసం పెట్టే ఖర్చుతో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేయాలని సూచించారు. గౌరిశెట్టి మునిందర్ గుప్తా మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం ఉంటుందన్నారు. ఏదైనా పని జరగాలంటే పదవుల్లో ఆర్యవైశ్యులు ఉంటేనే గౌరవం ఇస్తారని వెల్లడించారు. ఎమ్మెల్సీ దయానంద్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే ప్రభుత్వం నుంచి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. అల్వాల్ మండలం అధ్యక్షుడిగా మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గుండా జగ్గయ్య, కోశాధికారిగా ఉప్పల నరేందర్, ఉపాధ్యక్షుడిగా ప్రొద్దుటూరి నాగేశ్వర్ రావు, నాగమల్లి మల్లేశం, పాలకుర్తి నరేష్, అమర శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్ష్మణ్, సహాయక కార్యదర్శులుగా వేణుగోపాల్, వేణుగోపాల్, ఉప్పల వెంకట నారాయణ, కొమురవెల్లి రాజు, కోశాధికారిగా తోటశివ, ఉప కోశాధికారి అశ్వద్ధామ నారాయణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా భాస్కర్, సత్యనారాయణ, సోమ జగదీశ్, వుప్పల నరేందర్, మల్లేష్, శ్రీనివాసులు, సోమిశెట్టి సుధాకర్, కామిని సంతోష్, సలహాదారులుగా ప్రొద్దుటూరి రాములు, రమేష్, వెంకటేశం, సుబ్రమణ్యం, ప్రజా సంబంధాల అధికారిగా చంద్రశేఖర్, న్యాయ సలహాదారుగా రేణికుంట అరుణ్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, పూర్వ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందా నాగభూషణం గుప్తా, తిరుపతయ్య, దారం సతీష్, అల్వాల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిరిపురం ఆనంద్ బాబు తదితరులున్నారు.

దాహం తీర్చడానికే చలివేంద్రాలు : కసిరెడ్డి వెంకట్‌రెడ్డి



గనవతెలంగాణ-నేరేడ్‌మెట్

బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతాయని ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం దీన్ దయాళ్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎండా కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన దీన్ దయాళ్ సేవా కేంద్రం సభ్యులను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ..ఎండాకాలం ముగిసే వరకు ప్రతిరోజు మజ్జిగ, మంచి నీరు అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ, దీన్ దయాళ్ సేవా కేంద్రం చైర్మెన్ వడ్డి సుబ్బరావ్, ఫౌండర్ ప్రెసిడెంట్ తీపిరెడ్డి సోమిరెడ్డి, ప్రెసిడెంట్ జూలూరి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసింహ మూర్తి, సెక్రెటరీ రామ కృష్ణ, కోశాధికారి రవీంద్రనాథ్, బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ నేతలున్నారు.

18 నుంచి నామినేషన్లు

- అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నామినేషన్ ప్రక్రియ ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నందున నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, సమన్వయంతో పని చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో మేడ్చల్ డీసీపీ నితిక పంత్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ విధివిధానాలు సంబంధిత నోడల్ అధికారులకు వివరించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయం లోకి అనుమతి ఉంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరం వరకు వాహనాలను అనుమతిస్తామని తెలిపారు. ఈ అనుమతి కూడా మూడు వాహనాలకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ నెల 18వ తేది ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా https://suvidha.eci.gov.in సువిధ పోర్టల్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- గౌతమ్ నగర్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-మల్కాజిగిరి

బీఆర్ఎస్ శ్రేణులు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం గౌతమ్ నగర్ డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ నేత బైరు అనీల్ అధ్యక్షతన గౌతమ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో మల్కాజిగిరి పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేసి పార్లమెంటు ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలు విఫలమైన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందాలంటే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ మాట్లాడుతూ..పార్టీకి కార్యకర్తలే వెన్నెముక్క అని, కార్యకర్తలను గౌరవిస్తూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జేఏసీ వెంకన్న, కృష్ణగౌడ్, మాజీ కౌన్సిలర్, పరమేష్, మేడల మల్లికార్జున్ గౌడ్, రాము యాదవ్ , కాటం రాజు, సిద్ధి రాములు, జస్వీర్ సింగ్, అనీత, భాగ్యలత, పద్మ, లీలా, వాసు, నర్సింగ్ రావు, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో సన్నాహక సమావేశం

మల్కాజిగిరిలోని 139 డివిజన్ ఈస్ట్ ఆనంద్‌బాగ్ లోని శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నేత ఖలీల్ పాషా అధ్యక్షతన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుల పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్, జవహర్ నగర్ కార్పొరేటర్ ముర్గేష్, రావుల అంజయ్య, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అకుల నర్సింగ్ రావు, బద్దం పరశు రాం రెడ్డి, జేఏసీ వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ.. నేను పక్కా లోకల్ అని, నన్ను గెలిపిస్తే పార్లమెంటులో నియోజకర్గ సమస్యలను మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, నవీన్ గౌడ్, నరేష్, వెంకట్ రెడ్డి, ఉపేందర్, సూర్య ప్రకాశ్, జంగ రాజు, పిట్టల శ్రీనివాస్, వెంకట్, బాబురావు, వహీద్, వెంకట్, ఓంరాజ్, అంజి , గఫూర్, ఖరార్ అలీ, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ , సుధాకర్ ,రామ్మోహన్, నర్సింగ్ రావు, శంకర్, భారత్, కృష్ణ, విజయ్ కుమారి, కవిత, వైశాలి, ఉమారెడ్డి, రజినీ, గీత గుప్తా, లక్ష్మీ ఆనంద్, సుమలత, కమల, లక్ష్మి, పావనీ తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్‌లో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పని చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాల్లో నాలుగు పథకాలను ఇప్పటికే అమలు చేసిందని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉండటంతో నిలిచిపోయిన పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని భరోసానిచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జోసఫ్, శైలేష్, సామెల్, పద్మారావు, డేవిడ్, శ్యామ్, రాజు, నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, చెన్నారెడ్డి, యాదగిరి, సంతోష్ రాందాస్, అర్వరాజు తదితరులు పాల్గొన్నారు.

మెమోను తక్షణమే ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ
- యాప్రాల్ (అల్వాల్) ప్రాజెక్టు సీడీపీఓకు వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెమో నెంబర్ 1334/ఐసీడీఎస్-1/2024, తేది.03.04.2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం యూనియన్ జిల్లా కార్యదర్శి బి.శోభారాణి ఆధ్వర్యంలో యాప్రాల్ (అల్వాల్) ప్రాజెక్టు సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలనీ, 60 ఏండ్ల తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 3వ తేదీన మెమో నెం.1334/ఐసీడీఎస్-1/2024న సర్క్యులర్ జారీ చేసిందనీ, ఇందులో 2023 సెప్టెంబర్ 5న గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.10 ప్రకారం 2024 ఏప్రిల్ 30 నాటికి 65 ఏండ్లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు అర్హుల వివరాలు అత్యవసరంగా రాష్ట్ర వ్యాప్తంగా కింది స్థాయి అధికారులు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీ రంగంలో జరిగిన పరిణామాలను కొంత సమయం కేటాయించి పరిశీలించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు నిరవధిక సమ్మె చేశారని, ఈ సమ్మె సందర్భంగా అక్టోబర్ 4న గత మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ సమక్షంలో చర్చలు జరిగాయనీ, ఈ చర్చల్లో సమస్యల్లో ఒకటైన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష, 60 ఏండ్లు దాటిన వారికి వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇస్తామని మంత్రులు హామీనిచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలను అమలు చేయాలనీ, కొత్తగా ఉత్తర్వులు జారీ చేయాలనీ, ఎన్నికల అనంతరం ఇప్పటికే అనేకసార్లు మంత్రులు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నేటికీ కొత్త ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. పై అంశాలను పరిశీలించి పరిష్కారం కోసం కొత్త జీవో ఉత్తర్వులు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఈ పని చేయలేదనీ, పైగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ మనోభావాలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఆర్థికంగా నష్టం కలిగించే చర్యలు చేపడుతూ ఏక పక్షంగా, వేగవంతంగా ముందుకుపోతున్నదన్నారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు 44 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించిందనీ, సమస్యలను పరిష్కరిస్తూ కొత్తగా 4 జీవోలను ఇచ్చింది. మిగిలిన సమస్యలను జూలైలో పరిష్కరిస్తామని రాత పూర్వకమైన మినిట్స్‌ను అంగన్‌వాడీ నాయకత్వానికి అందజేసిందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా ఆలోచించడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మర్చిపోవడమే కాకుండా గత ప్రభుత్వ హామీలు కూడా అమలు చేయకుండా మోసం చేయడం సరికాదన్నారు. ఈ విధానాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని, పై అంశాలు పరిశీలించి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మంచు, అనురాధ పాల్గొన్నారు.

ఉమీయా మాత విగ్రహ ప్రతిష్టాపనలో
పాల్గొన్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గోసాయిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమీయా మాత ఆలయాన్ని రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నివసించే గుజరాతీ కుటుంబ సభ్యులు తమ ఆరాధ్యదైవంగా పూజించే శ్రీ ఉమీయా మాత ఆలయా ప్రాణ ప్రతిష్టపన చేశారు. రాజస్థాన్ నుంచి తెచ్చిన పాలరాతితో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. 100 ఏండ్లకుపైగా ఆలయం పటిష్టంగా ఉండే విధంగా ఆలయ నిర్మాణాన్ని జరిపినట్లు చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమణి నందిని శ్రీఉమియా మాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు క్రాంతి లాల్ పటేల్, ఉపాధ్యక్షుడు జయంత్ పటేల్, ప్రధాన కార్యదర్శి హంస రాజ్ పటేల్, కోశాధికారి నాన్నలాల్ పటేల్, ప్రచార కార్యదర్శి కార్యదర్శి జశ్వంత్ సురాణి, విదేష్ జాగిర్ధర్, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటల గారడీతో మోసం చేస్తే సహించేది లేదు



నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో మోసం చేస్తే సహించేది లేదని ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఘట్కేసర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మూడు మాత్రమే కంటి తుడుపుగా ప్రారంభించి మిగతా వాటిని గాలికి వదిలేశారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు ఉండడంతో రేవంత్‌రెడ్డి మళ్లీ మాటల గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ విధానాలనే అవలంభిస్తుందని చెప్పారు. పేదలకు రేషన్ కార్డులో జారీ చేయకుండా మోసం చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేకపోవడంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాయితీ గ్యాస్ పథకం లక్షలాది మందికి అందడం లేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రైతు బంధు రాక పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు రూ.500 బోనస్ అమలు చేయకుండా, పంట కొనుగోలు కేంద్రాలు తెరవకుండా ఇష్టారీతిన పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. కొడంగల్‌కు డిగ్రీ, పాలిటెక్నిక్, మెడికల్ కాలేజీలకు శంకుస్థాపనలు చేసిన రేవంత్ రెడ్డి మేడ్చల్-ఘట్కేసర్ ప్రాంతాలకు డిగ్రీ కళాశాలలను ఇవ్వలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సిఆర్ఐఎఫ్ ఫండ్స్ రూ.675 కోట్లలో ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ నియోజకవర్గాలకు మాత్రమే నిధులు కేటాయించారని ఆరోపించారు. రేవంత్‌ను ఎంపీగా గెలిపించిన ప్రజలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఆర్థిక సంఘం నిధులతో మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కరోనా మహమ్మారిని అరికట్టేందుకు పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం సరఫరా మొదలు ఉచిత వ్యాక్సినేషన్ వంటివి మోడీ వల్లనే సాధ్యమైందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ స్కీం కింద రైతు ప్రాథమిక సహకార సంఘాలు సొంత కాళ్లపై నిలబడేలా కమర్షియల్ కాంప్లెక్స్, గోడౌన్ నిర్మాణాలకు వడ్డీ లేకుండా ఒక్కో సహకార సంఘానికి కోటి నుంచి రెండు కోట్ల వరకు రుణాలను మంజూరు చేశారని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలోని 7 పీఏసీఏఎస్ లబ్ధి పొందారని తెలిపారు. రెండు పడకల ఇండ్ల నిర్మాణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. సమావేశంలో కరుణాకర్, బాలేష్, తదితరులున్నారు.

ఈటల రాజేందర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలో నాలుగో వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు జూలకంటి రమేష్ గుప్తాతో పాటు వివిధ కాలనీ ప్రజలు కౌకుంట్ల చంద్రారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశంలో మరోమారు బీజేపీ పార్టీని అధికారం లోకి తీసుకువస్తాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు వేణు ,బీజేపీ నాయకులు బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , బలరాం ,శ్యాం సుందర్,రవీందర్ , రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.



అల్వాల్ సర్కిల్ బొల్లారం, జనప్రియ బంగ్లాలోని 8వ వార్డు బీజేపీ జాతీయ కోశాధికారి చంద్రశేఖర్ అధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీఎం సాయి ప్రసాద్, పద్మిని, కార్యకర్తలు పాల్గొన్నారు. - నవతెలంగాణ-అల్వాల్

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



● మనం లైఫ్ సేవర్స్ సంస్థ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సురారం తెలుగు తల్లి నగర్‌లో మనం లైఫ్ సేవర్స్ సంస్థ, ఆరోహి బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్తంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ధాతలు స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురారం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశం, డా.హుసైన్ పాల్గొని సంస్థ నిర్వాకులను ధాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పూల్ సింగ్ శ్రీను, సతీష్, కటారి బద్రి, మణి, మురళీ కృష్ణ, సరిత, హేమ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంస్థ చైర్మెన్ శ్యామ్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆస్పత్రిలో ఘనంగా నివాళులర్పించిన బీఎంఎస్ అఖిల భారత ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశం, ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అడిషనల్ సెక్రెటరీ జనరల్ కె.ప్రకాశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

మంచినీటి ఇబ్బందులను పరిష్కరించాలి



● సీపీఐ రాష్ట్ర నాయకులు కే. ఏసురత్నం
● జలమండలి కార్యాలయంలో సీపీఐ నేతల వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వేసవికాలంలో మంచినీటి ఇబ్బందులు తీవ్రతరం కాకుండా చూడాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్ ఏఎంహెచ్‌బీ కాలనీలోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సంబంధిత అధికారులకు సీపీఐ నేతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్, జగద్గిరిగుట్ట డివిజన్‌లలో పలు ప్రాంతాలలో ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండిపోయి మూడు రోజులకు ఒకసారి వస్తున్న నీళ్లు సరిపోవడంలేదని సమయం పెంచాలని వినతిలో కోరారు. జగద్గిరిగుట్ట పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో రోజు విడిచి రోజు వదులుతున్నారని కానీ కొన్ని ప్రాంతాలలో అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు నీళ్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందిని తెలిపారు. ప్రజల నుంచి ముక్కు పిండి బిల్లులు వసూలు చేస్తున్న శ్రద్ధ మంచినీటిని విడవడంలో ఎందుకు చూపడం లేదని వారు ప్రశ్నించారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరినగర్ మాజీ కౌన్సిలర్ పి.నరసయ్య, మండల నాయకులు వి.హరినాధరావు, వంగాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు డి.యాదగిరి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న అవార్డులు ప్రదానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దోహదపడిన వారికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సేవారత్న అవార్డులను సోమవారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి తన అభినందనలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద దళితులకు ఆర్థిక తోడ్పాటునందించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 1200 మంది దళిత బంధువు లబ్దిదారులను ఎంపిక చేసామని కానీ ప్రభుత్వ మార్పుతో దళిత బంధు పథకం నిలిచిపోయిందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బంధు పథకంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మెన్లు భూదాల విజయ్ భాస్కర్, గట్టు అశోక్, ప్రధాన కార్యదర్శి జీజే.రత్నం, సిహెచ్ ప్రశాంత్, మాజీ చైర్మెన్ మద్దెల సత్యనారాయణ, వైస్ చైర్మెన్ సిహెచ్. వివి శ్యామ్, ఉపాధ్యక్షులు రావికృష్ణ పాల్గొన్నారు.

హనుమాన్ మోటార్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్...

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ 2 లో సోమవారం మెకానిక్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ మోటార్స్‌ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీష్, బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నాయకులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్...

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ... సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు దేవాలయ కమిటీ సభ్యులు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను కలిసి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేయగా, పలువురు పలు సమస్యలను విన్నవించుకోగా సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే, నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, కామారతి కళ్యాణ మహోత్సవం....

132 - జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్‌లో సోమవారం నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామారతి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు నదీమ్ రాయ్, కాలే గణేష్, దేవాలయ కమిటీ చైర్మెన్ నార్లకంటి నాగేష్, పెద్ద కురుమ యాదయ్య, సెల్వోజి సత్తయ్య, టెంపర్ ప్రెసిడెంట్ నార్లకంటి చంద్రయ్య, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు పాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి కుంటి మల్లేష్, కురుమ సంఘంసభ్యులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి....

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీరప్ప నగర్‌లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణ మహోత్సవంకు ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కుత్బుల్లాపూర్ ఎన్నికల శోభారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, బీరప్ప ఆలయ కమిటీ సభ్యులు, కురుమ సంఘం సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అక్రమ వాటర్ ప్లాంట్‌పై కొరడా ఝులిపించిన అధికారులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లో గత కొన్నేండ్లుగా భూగర్భ జలాలను తోడేస్తూ లక్షల లీటర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ చలామణి అవుతున్న అక్రమ వాటర్ ప్లాంట్‌లపై సోమవారం సంబంధిత విభాగం అధికారులు కొరడా జులిపించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులతో కలిసి గత ఆదివారం పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపట్టారు. అదే విధంగా వారం రోజుల తర్వాత తిరిగి సోమవారం ఏర్పాటు చేసిన బస్తీ వాసుల సమావేశంతో అధికారులు స్పందించారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే పాపిరెడ్డి నగర్ బస్తీలో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేశారు. అధికారుల నిబంధనలను అతిక్రమించి ప్లాంట్‌ను కొనసా గిస్తే చర్యలు తప్పవని, అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు హెచ్చరించారు. అక్రమ ప్లాంట్‌ను సీజ్ చేయించడంలో, తనకు సహకరించిన బస్తీ వాసులందరికీ, అధికార సిబ్బందికి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తరపున అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు, ముదిరాజ్ ఆలయ కమిటీ చైర్మెన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్, బస్తీ వాసులు చర్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.4,78,71,931 నగదు సీజ్



● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.4,78,71,931 నగదు సీజ్ చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, బందాల ద్వారా ఇప్పటి వరకు రూ.3 కోట్ల 94 లక్షల 77వేల 276 నగదుతో పాటు రూ.83 లక్షల 94 వేల 655 విలువ గల ఆభరణాలు, ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు తెలిపారు. 4 వేల 802 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ వారు 312 మందిపై కేసులు నమోదు చేసి, 326 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. 23 బెల్ట్ షాపులను క్లోజ్ చేసినట్టు తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా 897 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు తెలిపారు. 472 సీఆర్‌పీఎఫ్ ద్వారా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. 753 మంది బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 59 ఫిర్యాదులు రాగా, 37 గ్రీవెన్స్ కమిటీ ద్వారా రిలవెంట్ డాక్యుమెంట్స్‌తో రూ.2 కోట్ల 86 లక్షల 53 వేల 450 విలువ గల ఆభరణాలను రిలీజ్ చేసినట్టు తెలిపారు.

ఇఎస్‌సీఐ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇఎస్‌సీఐ కాలేజీలో 'ఏఐ-మిషన్ లర్నింగ్ ఇంజనీరింగ్' స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం గచ్చిబౌలీలోని ఇంజీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్‌రావు మాట్లాడారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్(ఇండియా) సంయుక్తంగా అటానమస్ ఆర్గనైజేషన్ లెవల్-05 కోర్సులను ప్రారంభించినట్టు తెలిపారు. రాబోవు రోజులల్లో 'ఏఐ-మెషిన్ లెర్నింగ్ ఇంజీర్' కోర్సు చేసిన వారికి ఉద్యోగ అవకాశాలతోపాటు, ఉపాధి అవకాశలు అధికంగా ఉంటాయన్నారు. ఇఎస్‌సీఐ కాలేజీలో అందిస్తున్న కోరులు, నైపుణ్యత, నిబద్ధతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏంవీఎస్ఆర్ఇసీ ఐటీ హెచ్ఓడీ డాక్టర్ కే. వేణుగోపాల్, ఇన్‌చార్జ్ డాక్టర్ అఖిల్ ఖరే, ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ ఎస్.జీ.ఎస్.మూర్తి, డాక్టర్ జీ.కనక దుర్గ, ఏం.వీ.వాసుదేవరావు మాట్లాడారు. ఏఐ కోర్సు చేసినవారికి మంచి అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏంవీఎస్ఆర్ఇసీ ప్రొఫెసర్ డాక్టర్ ఏవీ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో కె.ఎం. ప్రతాప్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామం, బీరప్ప నగర్‌లో, శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో శ్రీ బీరప్ప స్వామి ఆలయ కమిటీ వారు నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణ మహోత్సవానికి, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు కె. యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధ్యాత్మికం అనేది కనుమరుగవుతుందని, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ.. భక్తి మార్గం వైపు నడవాలని అన్నారు. దైవచింతలతో మానసిక ప్రశాంతత దొరుకుతుందని ప్రతాప్ అన్నారు. గత వారం రోజులుగా కుత్బుల్లాపూర్ గ్రామ కురుమ సంఘం వారు ఐకమత్యంతో, అందరూ కలిసి మెలిసి బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవమును, తదితర పూజ కార్యక్రమాలను నిరాకంటంగా నిర్వహించినందుకు, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ నార్ల కంటి నాగేష్, అధ్యక్షులు నార్ల కంటి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, పెద్ద కురుమ గొరిగే యాదయ్య, సెల్వోజి గొరిగే సత్తయ్య, మాజీ కార్పొరేటర్ పాలలక్ష్మి, ఉల్ఫీ సత్తయ్య, ఉల్ఫీమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి నుంచి బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు మధులత, సీనియర్ నాయకులు బాలస్వామి, మోజెస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫారూఖ్, ఖాలీమ్, భిక్షపతి, రవీందర్, పుట్టం దేవి, సరిత, పర్వీన్, యస్మీద్, మహముదా లు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరితో పాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అగ్రవాసు, సంగమేష్, రాజు, అరుణ, బాలస్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి..



● అభివృద్ధిని చూసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించండి
● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో, కూకట్‌పల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్ కార్యకర్తల సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పరిచయం చేశారు. గత 10 ఏండ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నేడు కేపీహెచ్‌బీ డివిజన్ ఆదర్శ నియోజకవర్గంగా మారిందని, ప్రతీ గల్లీ గల్లీల్లో పార్కులు, సీసీ రోడ్లు, ఇండోర్ స్టేడియంలు, ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపా యాలు కల్పించామంటే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సహాయ సహకారాలతో సాధ్యమైంద న్నారు. ఇందుకు కృతజ్ఞతగా మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఇన్‌చార్జి భేతి సుభా ష్ రెడ్డి, సంతోష్, ప్రభాకర్, వాసుదేవ్ రావు, బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టాలి: ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం క్యాంప్ కార్యాలయంలో, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించే దిశగా, నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో, బిఆర్ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ పాదయాత్ర చేయాలని నిర్ణయించారు. ఎన్నో వేల కోట్ల రూపాయలతో గత పదేండ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కార్పొరేటర్లు, ముద్దం నరసింహ యాదవ్ ,ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, దర్శనం శాఖయ్య సెక్రటరీలు పాల్గొన్నారు.



భక్తులకు ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి కూకట్‌పల్లి రామాలయంలో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, మంచి నీరు, చలువ పందిళ్ళు, వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే వేసవి తాపం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, కూలర్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, చైర్మెన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం సుభిక్షం



● మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
● సంక్షేమ సంఘాలు,కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పాలనలోని దేశం, రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి వై.ఎం.ఎస్. ఫంక్షన్ హాల్‌లో, జగద్గిరిగుట్ట డివిజన్‌లలో సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం.ప్రతాప్, మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందేనని మాయ మాటలతో ప్రజలను మోసం చేయడంలో వారు సిద్ధహస్తులని విమర్శించారు. మరోసారి ఆయా పార్టీల నేతల కల్లబొల్లి మాటలకు నమ్మి మోసపోద్దని ఆమె హితువు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలులో రానున్న ఐదేండ్లలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల ఎంతో విశ్వాసంగా ఉన్నార న్నారు. కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కుల సంఘాలు, సంక్షేమ సంఘాలను వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ బంద్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జ్యోష్ణ శివారెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వస్సీర్ గణేష్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి



● కూకట్‌పల్లి ఆత్మీయ సమ్మేళనంలో మేమంతా సిద్ధమంటూ.. వైసీపీ నాయకులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

అభివృద్ధి, సంక్షేమం ఎప్పటిలాగే కొనసాగాలంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి అని వైసీపీ నాయకులు అన్నారు. కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్స్‌లో వైఎస్ఆర్ సిపి నాయకులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమ సభ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.వి.సుబ్రహ్మణ్యం రెడ్డి, బాన రాఘవ, కొండ జి.వర్ధన్ రెడ్డి, కే.చంద్ర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రఘురాం రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సాంబశివరెడ్డి పాల్గొన్నారు. మేమంతా సిద్ధం అంటూ.. సభ యొక్క విధి విధాన తెలియజేస్తూ, హైదరాబాదులో నివాసం ఉంటున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారందరూ కూడా, వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు ఎలక్షన్‌లో పాల్గొనలన్నారు. పెద్ద ఎత్తున జగన్మోహన్‌కి ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు. అదే విధంగా జగన్ చేసిన మంచి పరిపాలన గురించి, సంక్షేమం, అభివృద్ధి గురించి, పేద ప్రజలకుఉచిత విద్య, మొదలైన కార్యక్రమాలు అందించిన అభివృద్ధి సంక్షేమం తెలియజేశారు. ఓటర్లను చైతన్యపరిచి ప్రతీ ఒక్కరు ఓటు వేసేలా పనిచేయాలని సూచించారు. అందుకు మనమంత జగనన్న సైనికులుగా తరలి వెళ్లి అందరం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడానికి మన వంతు కృషి చేయాలని, ఈ సభ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్ఆర్ సిపి నాయకులు మాట్లాడుతు.. సామాజిక, సాధికారత జగన్‌తోనే సాధ్యం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మేమంతా సిద్ధం అంటూ వైఎస్ఆర్ సీపీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో, తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్సీ వైసీరామిరెడ్డి, తెనాలి ఎమ్మెల్యే అమ్మబత్తుల శివకుమార్, విజయవాడ గుంటూరు ఎమ్మెల్సీ టి.కల్పలత, ఏ హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం
5
మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com

ఆస్తిపన్ను చెల్లింపుదారులకు మరో అవకాశం

- 30 లోపు పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందవచ్చు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర వాసులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మరో అవకాశం కల్పించింది. ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకొని ఈనెల 30 లోపు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లింపునకు సంబంధించి ఎర్లీ బర్డ్ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఎర్లీ బర్డ్ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30లోపు చెల్లించినట్టయితే పన్ను మొత్తంలో ఐదు శాతం రిబేట్ పొందవచ్చు. ఎర్లీ బర్డ్ పథకంతో ఇప్పటివరకు రూ. 230 కోట్ల రూపాయల పన్ను వసూలైంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రిబేటు పొందాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు.



అచ్చంపేట నియోజకవర్గం ఐనుల్ గ్రామానికి చెందిన పాత్లావత్ హున్య కుమారుడు గోపాల్, శ్రావణి ల రిసెప్షన్ వేడుక చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ వీఎస్ఆర్ బెన్కేట్ హాల్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మెన్ దూదు చౌహాన్, శంకర్ నాయక్, సునీత, జనసేన రంగారెడ్డి జిల్లా కార్యదర్శి టైగర్ పాండు, జర్నలిస్టు సింగ్, అచ్చంపేట స్థానిక నాయకుడు రణధీర్ నాయక్, నారాయణరెడ్డి, రాజు నాయక్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నవతెలంగాణ-సంతోషనగర్



ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో శ్రీలక్ష్మి మెడికల్ పాలిక్లింక్ మెడికల్, జనరల్ స్టార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పేదలు కల్తీ ఆహా రంతో అనేక రోగాల బారిన పడి ఆర్థిక ఇబ్బందులతో సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునఉచిత వైద్య శిబిరాలను సద్వినియో గించుకోవాలని కోరారు. వైద్యులు సూచించిన సలహాలు రోగులు పాటించి నాణ్యమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యమైన జీవితం గడపాలని సూచించారు. శిబిరంలో దాదాపు 150 మందికి వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందచేశారు. డాక్టర్లు రోహిత్ రెడ్డి జనరల్ ఫిజిసియన్, జాగతి రెడ్డి,ఉషా గోపల్ గైనకాలజిస్ట్,కళ్యాణ్ కుమార్ రెడ్డి, పి.ఆర్.ఓ. వేణుగోపాల్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు నాయ కులు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎల్చల మమత సుదర్శన్ రెడ్డి,అంకంగారీ మంజుల కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొ రేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, నాయకులు సంరెడ్డి వెంకటరెడ్డి, టేకుల భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బిసి సెల్ అధ్యక్షులు కే.జంగయ్య, దేవాలయ కమిటీ చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి,కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సరాబు సంతోష్

నవతెలంగాణ-సంతోష్‌నగర్


లాల్ దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా సోమవారం సరాబు సంతోష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. గౌలిపురా లోని కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ భవనంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారో త్సవానికి హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ షరాబు లక్ష్మణ్ గుప్త నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. గత అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్తచే కొత్త అధ్యక్షునికి పదవి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా గుబ్బ శ్రీనివాస్, కోశాధికారిగా పడకండి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ అడ్మిన్‌గా ఇరుకుల బిక్షపతి గుప్తా, అదనపు ప్రధాన కార్యదర్శిగా కోల్కూర్ నరసింహులు గుప్తా సహాయ కోశాధికారిగా బలుస రవికుమార్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముక్క శేఖర్ గుప్తా, పీఆర్ఓ గా సరాబు ఉదయ్ భాస్కర్ గుప్తా, గ్రీటింగ్ కమిటీ చైర్మెన్‌గా బెజుగం చంద్రమో హన్ గుప్తలను నియమించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఆమనగల్ రామదూత ఆశ్రమం శ్రీశ్రీశ్రీ శివానందగిరి స్వామి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్‌కోలేటి దామోదర్ గుప్తా, చికోటి ప్రవీ ణ్ కుమార్ సంఘ సేవకులు, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ అల్లాడి నాగభూషణం గుప్తా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మాస్టర్ ఆఫ్ సెర్మని కూన వెంకట గోపాలకష్ణ, దేవత శ్రీనివాస్ గుప్తా నిర్వహించారు.

బాంకెట్ హాల్‌ను ప్రారంభించిన ప్లాట్‌ఫామ్ 65

నవతెలంగాణ - చైతన్యపురి



దిల్‌సుఖ్‌నగర్‌లో గ్రాండ్ బాంకెట్ హాల్‌ను టాయ్ - ట్రైన్ - నేపథ్య రెస్టారెంట్ ప్లాట్‌ఫామ్ 65 సోమవారం ప్రారంభించింది. ప్లాట్‌ఫామ్ 65 బాంకెట్ హాల్ తన తాజా వెంచర్‌ను ఈ జోడింపు ప్లాట్‌ఫామ్ 65కి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ప్లాట్ఫాం 65 జనరల్ మేనేజర్ శ్రీకాం త్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నగర వేడుకల తీరుతెన్నులను , కార్యక్ర మాల నిర్వహణలో బహు ముఖ ప్రజ్ఞ, చక్కదనం కొత్త శకాన్ని ఈ బాంకెట్ హాల్ తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా, ప్లాట్‌ఫామ్ 65 నెల రోజుల పాటు ప్రత్యేక ఆఫర్ ను ప్రవేశ పెట్టింది. ప్లాట్ఫామ్ 65లో బుక్ చేసుకున్న అన్ని ఈవెంట్స్ కూడా కాంప్లిమెంటరీ డెజర్ట్‌ను అందుకుంటాయి. కస్టమర్లందరికీ ఈ కాంప్లిమెంటరీ ఆఫర్ అందేలా తగు ఏర్పాట్లు చేస్తారు. బాంకెట్ హాల్ అందమైన ఈవెంట్ స్పేస్, గ్రేట్ యాంబియెన్స్, క్యూలినరీ ఎక్సలెన్స్, క్యాటరిం గ్ సర్వీస్, అనుకూలీకరించదగిన ప్యాకేజీలు, ప్రొఫెషనల్ ప్లానింగ్ సపోర్ట్, ప్రత్యేక ప్రారంభ ఆఫర్లను అందిస్తుందన్నారు. 50 మంది అతిథుల చిన్న వేడుకల నుంచి 250 మంది అతిథుల గ్రాండ్ అసెంబ్లీల వరకు వీలు కల్పిస్తుం ది. వివాహాలు, నిశ్చితార్థాలు, కార్పొరేట్ ఈవెంట్లు, మరెన్నింటికో ఇక్కడి వాతావరణం కచ్చితంగా సరిపోతుందని చెప్పారు. గెస్ట్ శాట్ ప్లాట్ఫారమ్ 65 వైవిధ్యమైన అభిరుచులు, ప్రాధాన్యతలను కలిగి ఉన్న 500 కంటే ఎక్కువ వంటకాలను కలిగి ఉన్న విస్తతమైన మెనూను అందిస్తోంది అని అన్నారు.



విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వార్లు జంట నగరాల్లోని దేవాలయాల సందర్శనలో భాగంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానానికి పరివార సమేతం గా విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామిజీకి పూర్ణ కుంభముతో ఆలయ వేద పండి తులు, అర్చకుల వేద మంత్రోచ్చారణలతో కలిసి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస శర్మ, ఆలయ చైర్మెన్ నల్ల రఘుమా రెడ్డిలు స్వాగతం పలికినారు. ఆలయ చైర్మెన్ దంపతులు తమ స్వంత నిధులతో రూ.10,00,000 వ్యయంతో తయారు చేయించి దేవస్థానమునకు విరాళముగా అందచేసిన శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి నూతన రథానికి స్వరూపానందేంద్ర సరస్వతి స్వయంగా పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. అనంతరం ఆయన ధ్యానాంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనములు, సుభాషిత ప్రవచనము అందించారు.

నవతెలంగాణ-సంతోష్‌నగర్

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- ప్రతీ సెక్టోరల్ అధికారి ప్రతీ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించాలి
- పోలింగ్ కేంద్రాల్లో వసతుల పై నిర్దిష్టమైన నివేదిక ఇవ్వాలి
- హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పార్లమెంట్ లోకసభ ఎన్నికలు సజవుగా,ప్రశాంతంగా జరగడం లో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్య మైనదని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మలక్ పేట్, కార్వాన్, గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్ ఎఆర్ఓ,సెక్టరు అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియను విజయ వంతం చేయాలన్నారు. ప్రతీ సెక్టోరల్ ఆఫీసర్ తనకు కేటాయించిన 10- 12 పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో గల వసతులపై మంగళవారం సాయంత్రం కల్లా నిర్దిష్టమైన నివేదిక సమర్పించాలని సెక్టోరల్ అధికా రులకు సూచించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు సమర్పించే నివేదికలను సంబంధిత అన్వేగ్జర్‌లో పంపాలని సూచించారు. సెక్టోరల్ అధికారులకు మెజిస్టీయల్ పవర్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మాక్ పోల్ విషయంలో జాగ్రత్త వహించాలని మాక్ పోల్ కు సంబంధించిన షీట్స్ ను బాక్స్ లో నుండి తీసివేసేలా చూడాలని అన్నారు. కం ట్రోల్ యూనిట్ ను సీల్ చేయాలని, పనిచేయని బి యు, సి యు, వివి ప్యాడ్స్ వాటి స్థానంలో వెంటనే రిప్లేస్ చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.డీఆర్ఓ వెంకటాచారి, ఏ ఆర్ ఓ లు, సెక్టోరల్ అధికా రులు, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ జహురుద్దీన్ పాల్గొన్నారు



రంజాన్ పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)ని ఆ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ మెంబర్ ముజాహిద్ అలీ, వారి కార్యవర్గం సోమవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో కలిసి పూలబోకే అందించి ఈద్ ముబారక్ తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాలరాజ్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ శ్రీధర్, ఏపీఆర్వో వహీద్, మాజీ సెక్రటరీ ప్రభాకర్, ఉస్మాన్, రామకృష్ణ రెడ్డి, మహమ్మద్, స్కూల్ ఎడ్యుకేషన్ సభ్యులు ఖాజా సోహైల్ అహ్మద్, హమీద్, ఫయాజ్ అలీ, అల్తాఫ్, మీర్జా, అనీల్, జమీల్, సదత్, సర్ఫరాజ్ అలీ, పరమేష్, దామోదర్, ఓఎంసీ జగన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

యువత సమాజసేవలో ముందుండాలని సంతోష్ నగర్ మాదన్నపేట్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ అన్నారుయాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని సంజారి కన్వెన్షన్ హాల్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు ఉగాది, రంజాన్, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ సభ్యులు ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘజవుద్దీన్ కు పూలమాలలు వేసి శాలువతోఘనంగా సత్కరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా.. సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఉత్సవాలకు పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు.

నవతెలంగాణ-సంతోష్‌నగర్

కాంగ్రెస్ రాగానే కరెంట్ కోతలు మొదలయ్యాయి



- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-హయత్ నగర్

కాంగ్రెస్ రాగానే మళ్లీ కరెంట్ కోతలు మొదల య్యాయని... కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళ కార్యకర్తల సమావేశం ఏం.ఈ.రెడ్డి.గార్డెన్స్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సతీమణి రాగిడి రజిని రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా కలిసికట్టుగా పనిచేసిన రాగిడి లక్ష్మారెడ్డిని గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 2 లక్షల రుణం తెచ్చుకోమన్నాడని... మరి ఇప్పటికి 4 నెలలు గడిచినా రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదన్నారు. తమ ఆడబిడ్డలకు రూ.2500 ఇస్తా అని, ఇవ్వలేదన్నారు. రుణమాఫీ చేసి, రూ. 2500 ఇచ్చి ఓట్లు అడగాలన్నారు. అలాగే ఇచ్చిన పలు హామీలను అములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు,నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాళ్లు,పలు డివిజన్ల కమిటీ మహిళా సభ్యులు,మహిళా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డి విజయానికి సైనికుల్లా పనిచేయాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం కోసం ప్రతీ ఒక్కరు సైనికులుగా పనిచేయా లని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ సతీమణి గడ్డం సితారెడ్డితో కలసి మేయర్ సోమవారం బడంగ్ పేట్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. రంజిత్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రానికి మరిన్ని నిధులు అధిక మొత్తంలో వచ్చి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బడంగ్ పేట్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ళగుడం సంతోష శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, మాజీ జెడ్పీటీసీ బంగారు సత్యనారాయణ, మర్రి హన్మంత్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి వెంకట్ రెడ్డి, రామిడి కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచే నాగేందర్ గౌడ్, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పు తిరిగి చెల్లించడం లేదని
కారును తగలబెట్టిన దుండగులు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అప్పుగా ఇచ్చిన డబ్బులు చెల్లించడం లేదనే కోపంతో రూ.80లక్షల విలువైన స్పోర్ట్స్ కారును దుండగులు తగులపెట్టారు. ఈ దారుణ ఘటన పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగ్‌కు చెందిన నీరజ్ అనే వ్యాపారి 2009 మోడల్‌కు చెందిన డీఎల్09 సివి 3636 నెంబర్ గల లంబోర్ఘిని స్పోర్ట్స్ కారును సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేశాడు. ప్రస్తుతానికి ఆ కొత్త కారు సుమారు రూ.4కోట్ల విలువ ఉంటుంది. అయితే నీరజ్ ఆ కారు ను విక్రయించాలనుకున్నాడు. ఈ నేపథ్యంలోనే తనకు పరిచయం ఉన్న అయాన్ అనే వ్యక్తికి చెప్పాడు. దాంతో అయాన్ తన స్నేహితుడైన మొఘల్‌పురాకు చెందిన అమన్‌కు చెప్పాడు. కారు కొనేందుకు పార్టీ రెడీగా ఉందని అమన్‌కు అతని మిత్రుడు అహ్మద్ తెలిపాడు. దీంతో మామిడిపల్లి నుండి శంషాబాద్‌కు వెళ్లే రహదారిలో ఉన్న ఫాం హౌజ్‌కు తీసుకురావాలని అహ్మద్ చెప్పగా అందుకు అంగీకరించిన నీరజ్ దగ్గర నుంచి అయాన్ కారు తీసుకువచ్చి అమన్‌కు ఇచ్చాడు. అమన్ అతని స్నేహితుడు హందాన్‌తో కలిసి జల్‌పల్లిలో ఆ స్పోర్ట్స్ కారులో మామిడి పల్లిలోని వివేకానంద స్టాచ్యు దాటి ఎయిర్ పోర్ట్ రూట్‌లో మధ్యలో ఆపారు. అహ్మద్‌తో పాటు మరి కొంత మంది కారు వద్దకు చేరుకొని నీరజ్ ఎక్కడ.. ? అతను మాకు డబ్బులు ఇవ్వాలని దుర్భాషలాడారు. నీరజ్‌ను పిలిపిస్తామని చెప్పిన వినకుండా అహ్మద్ వెంట వచ్చిన వారు బాటిల్‌లో తెచ్చుకున్న పెట్రోల్‌ను స్పోర్ట్స్ కారుపై పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. దాంతో అమన్ డయల్ 100కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పహాడిషరీఫ పోలీసులు, ఫైయిర్ ఇంజన్ ఘటనా స్థలికి చేరుకునే లోపే కారు పూర్తిగా దగ్ధమయ్యింది. సమాచారం అందుకున్న మహే శ్వరం ఏసీపీ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, పహాడిషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువా రెడ్డి, ఎస్ఐ మధుసూధన్ ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

3 నెలల్లో భూస్థాపితమైన బీఆర్ఎస్



- కాంగ్రెస్‌ను భారీ మేజారిటీతో గెలిపించాలి
- కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని, ప్రజల గొంతుక పార్లమెంట్ లో వినిపిస్తా నని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కార్యకర్తలనుద్దేశించి అన్నారు.సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి మన్నెగూడలోని సార్ధ కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలకు ఎన్నికల దిశనిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన కేవలం మూడు నెలల్లో ఆ పార్టీ భూస్థాపితం అయిపోయిందన్నారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ తిరుగు లేకుండా అమలు చేస్తోందని అన్నారు. దేశంలోను కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. నీళ్లు, నిధు లు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం బాగుకోసం తెచ్చినట్టయిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆరెస్ పార్టీకి ఒక్క సీటుకూడా దక్కదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పోటీ లేదని చెప్పారు. కొందరు మతాన్ని, కులాన్ని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, అలాంటి వారిని నమ్మొద్దన్నారు. కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి ఓటేస్తే అభివృద్ధి పాటుపడ తామని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి యువకుడని, చురుకైన నాయకుడని భారి మెజారిటీ గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. బూత్ స్థాయి నుంచి ప్రతీ కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, అభిషేక్ రెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, లక్ష్మిపతి గౌడ్, రామ్మోహన్ గౌడ్, దర్శల్లి రాజశేఖర్ రెడ్డి, భూపతిగళ్ల మహిపాల్, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, గుండ్లపల్లి హరిత ధన్ రాజ్, కొశికె ఐలయ్య, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, రెవల్లి హరిత యాదగిరి, మేతరి దర్శన్, తాడిచెట్టు అశోక్ గౌడ్, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, గుండా ధనరాజ్, నాలుగు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపాలిటీల చైర్మన్లు, అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్‌డీఎస్‌పీ ఇంటి ఎదుట భార్య ఆందోళన





డీఎస్పీ రంగా నాయక్

నవతెలంగాణ-తుర్కయంజాల్

తన భర్త ఏఆర్‌డీఎస్‌పీ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం నెరుపుతున్నాడని ఆరోపిస్తూ అతని ఇంటిముందు భార్య జ్యోతి ధర్నా చేసింది. ఈ ఘటన సోమవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తుర్కయంజాల్‌లో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కయంజాల్ సమీపంలోని శ్రీ సాయి పంచవటి హెూమ్స్‌లో డీఎస్పీ రంగా నాయక్ గత కొంత కాలంగా తన భార్య పిల్లలతో నివసిస్తున్నారు. అయితే తన భర్త వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ అతని భార్య సోమవారం ఇంటి ముందు బంధువులతో కలిసి ధర్నాకు దిగింది. ఆమె మాట్లాడుతూ తనకు ఇద్దరు కుమారులు కాగా గత కొంత కాలంగా తనను తన పిల్లలను సరిగ్గా పట్టించుకోకపోడంతో అనుమా నం వచ్చి ఆరా తీయగా వేరే అమ్మాయితో వివాహేతర సంబంధం నెరుపుతున్నాడని తెలిసిందని చెప్పింది. తనకు న్యాయం జరిగే వరకు ఇంటి ముందు దీక్ష చేస్తానని కూర్చుంది. గత 6 నెలలుగా ఆమె భర్త తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తన అత్త, ఆడబిడ్డలు వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు న్యాయం జరుగపోతే ఇంటిముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేసింది. ఆదిభట్ల పోలీసులు కలుగ జేసుకొని ఆందోళన చేస్తున్న మహిళకు నచ్చచెప్పి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.




అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రవాణాశాఖలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కేంద్ర కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు(ఎంవీఐలు) టీవీ రావు, విజయ్ రావు, మగేందర్, గంటా రవీందర్, ఎన్.స్వామి, వి.స్వామి, బి.కిరణ్ కుమార్, చిన్నబాలు, తిరుపతి, జె.సురేష్, శీతల్, బోధిశ్రీ, మహేశ్, జి.శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. వారి వ్యక్తిత్వం, దేశభక్తి, సామాజిక దృక్పథం అన్ని వర్గాలకు అనుసరణీయమని, పేద ప్రజలకు సామాజిక న్యాయం చేయాలనే సేవా భావంతో ముందు కెళ్లిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని వారు గుర్తుచేసుకున్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో మంచి మార్పునకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని వారు కోరారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

అరియడ్నా ఒడిస్సీ నృత్య మహెూత్సవ

నవతెలంగాణ-కల్చరల్





అరియడ్నా ఫౌండేషన్ ట్రస్ట్ (బెంగళూర్) నిర్వహణ లో మల్లీశ్వరం వద్దనున్న సేవా సదన్ లో భారతీయ శాస్త్రీయ నాట్య కళ ఒడిస్సీ మహెూత్సవం జరిగింది గురువు జ్యోతిర్మయి శిష్య బృందం పలు అంశాలపై శాస్త్రీయ శైలిలో నర్తించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిలుగా ప్రముఖ కథక్ నాట్య గురువు జనార్ధన్ రాజ్ ఉర్ఫ్ ప్రముఖ ఒడిస్సీ నాట్య గురువు అంజలి రాజ్ ఊర్ఫ్ ఛాయా చిత్ర కారుడుశ్రీవత్స సందిల్య లు పాల్గొని కళా కారులను అభినందించారు సంస్థ నిర్వాహకురాలు జ్యోతిర్మయి శాలువా జ్ఞాపిక తో అంజలి నీ నృత్య వర్ష సన్మానం చేశారు.



హైదరాబాద్ ఏఐఎంఐఎం పార్టీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ గెలుపు కోసం మలక్ పేట్ నియోజక వర్గ ఎమ్మెల్యే అహమద్ బీన్ అబ్దుల్లా బలాల సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలను పంపిణీ చేశారు. పట్టణాలు అభివృద్ధి చెందాలంటే ఎఐఎంఐఎం ద్వారానే సద్యమైద్ధని తెలిపారు. ఏ సమస్య ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.గతంలో చేసిన అభివృద్ధి పనులే అభ్యర్థిని గెలిపిస్తాయని చెప్పారు.

నవతెలంగాణ-మలక్‌పేట్

లక్కీ వెంకట్ రెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో లక్కీ వెంకట్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంప తులు కార్పొరేటర్ లక్కీ మమత కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు లక్కీ వెంకట్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. డాక్టర్ రవి కుమార్, జి.చెన్నయ్య, సంఘం అధ్యక్షులు డి.రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com

నర్సింగ్ లెక్చరర్ పోస్టులలో మేల్ నర్సింగ్ ఆఫీసర్లకు అవకాశం ఇవ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నర్సింగ్ లెక్చరర్ పోస్టుల భర్తీలో మేల్ నర్సింగ్ అధికా రులకు అవకాశం కల్పించాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొండుగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం కోఠిలోని వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ శ్రీవాణి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్లుగా ఉద్యోగం చేస్తూ ఎమ్మెస్సీ నర్సింగ్ పూర్తిచేసిన మగ నర్సింగ్ ఆఫీసర్లకు నర్సింగ్ లెక్చరర్ పోస్టుల భర్తీలో కేవలం మహిళ నర్సింగ్ ఆఫీసర్లను భర్తీ చేసే విధంగా పాత జీవోలు ఉన్నాయని, వాటిని సవరించి రానున్న ప్రమోషన్ల భర్తీలో ఎమ్మెస్సీ పూర్తిచేసిన మగ నర్సింగ్ అధికారులకు కూడా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కే వేణుగోపాల్ గౌడ్, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు రాపోలు శేఖర్, కోర్ర వినోద్, రవి కుమార్ నేనావత్, రవి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యు నుంచి సాంబ, వెంకట్ రెడ్డి బహిష్కరణ

● ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

గత కొన్ని రోజులుగా సంఘం నిర్మాణ పద్ధతులను ఉల్లంఘిస్తూ, నష్టం కల్గించే విధంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.సాంబ, రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ. సతీష్ లను ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్లు పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ విద్యానగర్ లోని రాష్ట్ర కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సంస్థ ప్రణాళిక, నిబంధనావళికి లోబడి, ఆర్టికల్ 7 ప్రకారం క్రమ శిక్షణ చర్యలు కింద సంస్థ నుండి బహిష్కరించాలని రాష్ట్ర కార్యవర్గం చర్చించి తీర్మానం చేయడం జరిగింది. వీరికి ఇక నుంచి మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని విద్యార్థులకు తెలియజేశారు.

'నియమ నిబంధనలకు విరుద్ధంగా బహిష్కరిస్తామనడం హాస్యాస్పదం'

నవతెలంగాణ-ముషీరాబాద్

నియామ నిబంధనలకు విరుద్ధంగా పీడీఎస్‌యు నుంచి బహిష్కరిస్తామన డం హాస్యాస్పదమని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. సాంబ, రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ, సతీష్ అన్నారు. పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ పత్రిక ప్రకటనపై స్పందిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కార్య వర్గం (సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ- చంద్రన్న అను బంధం) నుండి చీలిక వర్గంగా తమకు తాము తెగతెం పులు చేసుకున్న వారు నిర్మాణపరంగా కనీసం రాష్ట్ర కార్యవర్గ సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా మెజా రిటీ విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణం కలిగి ఉన్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా ప్రధాన నాయకత్వాన్ని రాష్ట్ర ఆఫీస్ బేరర్స్‌ని ముఠా పద్ధతులలో సంఘ నియమ నిబంధనలకు విరుద్ధంగా పీడీఎస్‌యు నుండి బహిష్కరి స్తున్నామని ప్రకటించడం హాస్యాస్పదమైన విషయమని సంయుక్త ప్రకటనలో తెలిపారు.

దేశ అభ్యున్నతి ప్రజల అభివృద్ధి కోసమే మోడీ సంకల్ప పత్రం

● ఎంపి డా. కె.లక్ష్మణ్

నవతెలంగాణ-ముషీరాబాద్

భారత దేశ అభ్యున్నతి, ప్రజల అభివృద్ధి కోసమే మోడీ సంకల్ప పత్రం అని ఎంపి డా. కె.లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ న్యాయకత్వం పిలుపు మేరకు నిర్వహించిన విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ, ఎన్నిక క్యాంపెయిన్ గాంధీనగర్ డివిజన్, అశోక్ నగర్‌లోని స్ట్రీట్ నెంబర్ 4లో నిర్వహించారు. ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు, ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్ వారు పాల్గొని ఓటర్లకు ఎన్నికల కరపత్రాన్ని అందచేశారు. ఇది కేవలం ఓట్ల కోసం ఒక మేనిఫెస్టో విడుదల చేయడమో, లేక గ్యారెంటీ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం కోసమో కాకుండా 2047 వరకు ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టడం కోసం ఈ పత్రం అన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సురేష్,స్థానిక కాలనీ వాసులు సుబ్బా రావు, గిరి రాజ్,వసంత్ రావు,మహేష్ గౌడ్, ఎంవీఆర్ ప్రసాద్, సీతా రామ్,శివ రావు పాల్గొన్నారు.



నాట్య గురువు శోభా నాయుడుకు నృత్య నివాళి





నవతెలంగాణ-కల్చరల్

శ్రీనివాస్ కూచిపూడి నాట్య అకాడమీ నిర్వహణ లో శిల్పారామం లో పద్మశ్రీ శోభానాయుడు జయంతి సందర్భంగా సుమారు ఇరవై మంది ఆమె ప్రముఖ శిష్య బృందం వందకు పైగా వారి శిష్యులతో కలసి వివిధ కీర్తనలు లయ బద్ధం గా నర్తించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. ఉషా కిరణ్ లావణ్య బసవ, పూర్ణిమ దాసరి నిర్వహణలో జరిగిన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా కూచిపూడి నాట్య గురువు డాక్టర్ అలేఖ్య పుంజల పాల్గొని మాట్లాడుతూ శోభా నాయుడు కూచిపూడి నాట్య కళకు తనదైన బాట వేస్తే వారి శిష్యులు ఆ సంప్రదాయం కొనసాగిస్తూ ఎందరో కళాకారులను తీర్చి దిద్దుతున్నారు అని ప్రశంసించారు నాట్య గురువు డాక్టర్ సుధీర్ రావు కథక్ నాట్య గురువు అంజి బాబు పాల్గొన్న వేదిక పై ప్రముఖ గాయని నిత్య సంతోషిణి వేణు వాద కళాకారుడు దత్తాత్రేయను సత్కరించారు. కాగా డాక్టర్ శోభా నాయుడు శిష్యులు విదేశాలలో నాట్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసుకుని తెలుగు సంప్రదాయ కూచిపూడి నాట్యం కు ప్రాచుర్యం తెస్తున్నారు శోభా నాయుడు జయంతి పురస్కరించుకొని అమెరికాలోని అట్లాంటా నగరం లోని ఆడిటోరియం లో శోభా నాయుడు రూపకల్పన చేసిన గణేశ పంచరత్న స్తోత్రం,అన్నమయ్య కీర్తన వచ్చెను అలివేలు మంగ, దీక్షితార్ కృతి బాల కనక మయ చేల తదితర అంశాలు అనిత జ్యోతి సుజాత మూర్తి పుష్యమి హరిత లు శిష్య బృందంతో నర్తించారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయిందని, ఆ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఒక సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ కు ఓటు వేస్తే వృధా అవుతుందని, డిపాజిట్ లు కూడా రావని ఆయన ఎద్దేవా చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బీజేపీ పేరిట సోమవారం హిమాయత్ నగర్ లోని ముత్యాలబాగ్ లో జి.కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.దేశ ప్రజలు మరోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని చూస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఫ్రాంట్ కు టెంట్ లేదని, ఆ పార్టీ గెలిచేది లేదు చచ్చేది లేదంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఈ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లకు పైగా గెలుస్తుందని జి.కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్, వీరెల్లి చంద్రశేఖర్, హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నటుడు నిర్వహణ దక్షుడు వై. కే



నవతెలంగాణ-కల్చరల్

యువ కళా వాహిని నిర్వకునిగా ఎందరో కళా కారులకు వేదిక కల్పిస్తూ తాను స్వయంగా చారిత్రక పాత్రలు రాణా ప్రతాప్, స్వామి వివేకానంద ధరించి మన్ననలు అందుకున్న నిర్వహణ దక్షుడు వై. కే.నాగేశ్వర రావు అని సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కె. వీ. రమణ నివాళులు అర్పించారు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై యువ కళా వాహిని నిర్వహణలో సంస్థ స్థాపకుడు వై.కే నాగేశ్వర రావు వర్ధంతి సందర్భంగా ఆయన పేరిట స్మారక పురస్కారాలు రంగస్థల నటులు కేఆర్. కె.మూర్తి, ఫ్రీ లెన్స్ జర్నలిస్ట్ సంజయ్ కిషోర్ సినీ టీ.వీ.నటి భార్గవి, నటులు గోవాడ వెంకట్, ఎస్. ఎం.భాషా లకు ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ బహుకరించి మాట్లాడారు. వై కే నాగేశ్వర రావు ప్రభుత్వోద్యోగి గా పని చేస్తూ కూడా సంస్థను సమర్థ వంతంగా నిర్వహించిన అసమాన్యుడు నాగేశ్వర రావు అని కొనియాడారు. అయన పేరిట పురస్కారాలు అందుకొన్న ప్రతి ఒక్కరూ వారి రంగం లో అనిముత్యం అని అభినందించారు. అధ్యక్షత వహించిన సాంస్కృతిక పోషకుడు సారిపల్లి కొండలరావు మాట్లా డుతూ నాగేశ్వర రావు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు వేదిక పై తెలంగాణ సరస్వతి పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య, కథక్ అంజి బాబు డాక్టర్ కె వి కృష్ణ కుమారి రఫీ తదితరులు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. కార్యక్రమానికి తొలుత చంద్ర శేఖర్ రచించిన కన్నీటి కథ నాటిక భాషా దర్శకత్వం లో ప్రదర్శించారు.

న్యూక్లియర్ వైద్య విధానంలో ప్రతిభాశీలి జ్యోత్స్న



నవతెలంగాణ-కల్చరల్

న్యూక్లియర్ వైద్య విధానంలో అత్యంత ప్రతిభాశీలి డాక్టర్ జ్యోత్స్న అని ప్రముఖులు ప్రశంసించారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై రాగసప్త స్వరం సాంస్కృతిక సంస్థ నిర్వహణలో సీల్ వెల్ కార్పొరేషన్ సౌజన్యంతో పెట్ సీటీ కన్సల్టెంట్ డాక్టర్ జ్యోత్స్న ఉగాది పురస్కార ప్రదాన సభ జరిగింది ముఖ్య అతిథిగా దూరదర్శన్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనంత పద్మనాభ రావు జ్యోత్స్నను సత్కరించి మాట్లాడారు. కవులకు డాక్టర్‌లకు మధ్య సంబంధం వుందని డాక్టర్ శారీరక ఆరోగ్యం మెరుగు పరిస్తే కవులు మాన సిక రుగ్మతలను నివారిస్తారన్నారు. అమెరికా లో ఉన్నత వైద్య విద్య నేర్చుకొని దేశంలో సేవ చేయాలని ఆశయం తో హైదరాబాద్ నగరం లో స్థిర నివాసి అయ్యారనీ వివ రించారు. విద్యా వేత్త మంగళ గౌరీ అధ్యక్షత వహించిన వేదిక పై కాంగ్రెస్ నాయకులు శ్రీ మణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం తొలుత అరుణ కుసు మ కస్తూరి కాంతి కృష్ణ తదితర సంస్థ సభ్యులు కవితా గానం చేశారు. సంస్థ స్థాపకులు రాజ్య లక్ష్మి స్వాగతం పలికారు.

బిజినెస్

టెస్లాలో 14వేల మందికి ఉద్వాసన

న్యూయార్క్ : ఎలన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగించాలని నిర్ణయించింది. దీంతో దాదాపు 14వేల మందిపై వేటు పడనుందని సమాచారం. తొలగింపుల అంశంపై ఎలన్ మస్క్ ఉద్యోగులకు మెయిల్ చేశారని తెలుస్తోంది. గతేడాది డిసెంబర్ నాటికి టెస్లాలో 1.40 లక్షల మంది పని చేస్తున్నారు. కొన్ని రోల్స్‌లో డూప్లికేషన్ కారణంగా ఈ తొలగింపులు చేపడుతున్నట్లు మస్క్ తన లేఖలో పేర్కొన్నారు.

బిఒఐతో ఐఎంజిసి భాగస్వామ్యం



హైదరాబాద్ : పభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఒబిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తనఖా హామీ ఆధారిత గృహ రుణాలు అందించే ఇండియా మార్ట్‌గేజ్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఐఎంజిసి) తెలిపింది. దీంతో సరసమైన గృహాల విభాగంలో జీతం, స్వయం ఉపాధి పొందుతున్న వారికి రుణ మద్దతుపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొంది. దేశంలోని 5,100 శాఖలు కలిగిన బిఒఐ విస్తృత శ్రేణీ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోనున్నట్లు పేర్కొంది. రుణగ్రహీతలకు మరింత అనుకూలమైన రుణ నిబంధనలను అందించడానికి వీలు కల్పిస్తున్నామని ఐఎంజిసి ఎండి, సిఇఒ మహేష్ మిశ్రా పేర్కొన్నారు. రాబోయే నెలల్లో ఈ భాగస్వామ్యం మరింత బలపడనుందన్నారు.

టొయాటా నుంచి ఇన్నోవా హైక్రాస్ జిఎక్స్(ఒ)



బెంగళూరు : టొయాటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఎట్టకేలకు పెట్రోల్ వర్షన్‌లో తన టొయాటా ఇన్నోవా హైక్రాస్ జిఎక్స్(ఒ)ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.20.99 లక్షలుగా నిర్ణయించింది. దీన్ని 7, 8 సీటర్లలో అందిస్తుంది. 2.0 లీటర్, 4 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మోడల్‌కు అనేక కొత్త ఫీచర్లను జోడించినట్లు ఆ సంస్థ పేర్కొంది.

అదానీ కంపెనీ చేతికి మై హోం గ్రైండింగ్ యూనిట్

న్యూఢిల్లీ : అదానీ గ్రూపునకు చెందిన అంబుజా సిమెంట్స్ తమిళనాడులోని తూత్తుకుడిలో మై హోం గ్రూప్‌నకు చెందిన ఏడాదికి 1.50 మెట్రిక్ టన్నుల సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌ను రూ.413.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ప్లాంట్ పోర్ట్ సమీపంలో 61 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ ఒప్పందంతో దక్షిణాది మార్కెట్లలో అంబుజా సిమెంట్స్ తన ఉనికిని మరింత పెంచుకున్నట్లయ్యింది.

డబ్ల్యుపిఒ గ్లోబల్ అంబాసిడర్‌గా చక్రవర్తి ఎవిపిఎస్



హైదరాబాద్ : వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుపిఒ) గ్లోబల్ అంబాసిడర్‌గా నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్యాకేజింగ్ అండ్ ఫార్మా రంగ దిగ్గజం చక్రవర్తి ఎవిపిఎస్ మరోమారు నియామకం అయ్యారు. ఈ విషయాన్ని డబ్ల్యుపిఒ తొలి మహిళా ప్రెసిడెంట్ బ్రెజిల్‌కు చెందిన లూసియానా పెల్లెగ్రినో ప్రకటించారు. చక్రవర్తి ఎన్నో ఏళ్లుగా ప్యాకేజింగ్ అండ్ ఫార్మా రంగాల్లో విశేష సేవలను అందిస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఇండో డచ్ జాయింట్ వెంచర్ అయిన ఎకోబ్లిస్ ఇండియాకు ఎండి, సిఇఒగా ఉన్నారు.

రూ.69,999కే ఓలా ఎస్1ఎక్స్ ఇవి



బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర ఇవి కంపెనీ ఓలా ఎలక్ట్రాక్ తన ఎస్1ఎక్స్‌ను రూ.70వేల లోపే అందిస్తున్నట్లు ప్రకటించింది. 2కిలోవాట్ వేరియంట్ ఎక్స్‌షోరూం ధరను రూ.69,999గా, 4కెవాట్ ధరను రూ.99,999కు తగ్గించినట్లు సోమవారం పేర్కొంది. ఇవి జూన్ 4నుంచి లభిస్తాయని పేర్కొంది. దాదాపు రూ.10వేల వరకు తగ్గించినట్లు తెలుస్తోంది. కాగా 8 సంవత్సరాలు లేదా 80వేల కిలోమీటర్ల వరకు బ్యాటరీ వారంటీని కల్పిస్తున్నట్లు పేర్కొంది.

9నుంచి ఎల్ఇడి ఎక్స్‌పో

ముంబయి : మే9 నుంచి 11 వరకు ముంబయిలో ఎల్ఇడి ఎక్స్‌పో ~~27వ ఎడిషన్ జరగనుంది. కొత్తగా 49 కంపెనీలు సహా మొత్తంగా~~ 185పైగా కంపెనీలు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో లైటింగ్ పరిశ్రమ నిపుణులు సరికొత్త ఆవిష్కరణలు, విజ్ఞానం పంచుకోనున్నారని పేర్కొన్నారు. మూడు రోజుల ట్రేడ్ ఫెయిర్‌లో జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్ల భాగస్వామ్యం అవుతున్నాయని తెలిపారు.

అందుబాటులోకి ఐఫా 2024 టిక్కెట్‌లు

నవతెలంగాణ - హైదరాబాద్

హిజ్ ఎక్సెలెన్సీ షేక్ నహయాన్ మబారక్ అల్ నహ్యాన్ (మినిస్టర్ ఫర్ టాలరెన్స్ అండ్ కోఎక్సిస్టెన్స్), మార్గనిర్దేశకత్వంలో ఐఫా ఉత్సవం 2024 అసాధారణ మైన రెండు రోజుల వేడుకగా నిలువనుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫా ఉత్సవం 2024, అబుదాబి సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ, మిరల్ భాగస్వామ్యంతో నిర్వహించబడుతోంది. ఐఫా ఉత్సవం 2024 అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో సెప్టెంబర్ 6వ మరియు 7, 2024న జరుగనుంది. తెలుగు మరియు కన్నడ చిత్రాల కేటగిరీ కోసం ఐఫా ఉత్సవం 2024 హోస్ట్‌లు ఎంపికయ్యారు. రానా దగ్గుబాటి: తెలుగు కేటగిరీకి హోస్ట్ కాగా, విజయ్ రాఘవేంద్ర, అకుల్ బాలాజీ కన్నడ ఫిల్మ్ కేటగిరీకి హోస్ట్ లుగా వ్యవహరించనున్నారు. ఐఫా ఉత్సవం 2024లో రాక్‌స్టార్ డీఎస్పీ, రకుల్ ప్రీత్ సింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ లీగ్ ను ప్రకటించిన కాయిన్ స్విచ్


నవతెలంగాణ - హైదరాబాద్

కాయిన్ స్విచ్ ద్వారా నిర్వహించబడుతున్న అతిపెద్ద మల్టీ ఎక్స్ఛేంజ్ క్రిప్టో ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ కాయిన్ స్విచ్ ప్రో. ఇప్పటికే ఎంతోమంది వినియోగదారులను కలిగి ఉన్న కాయిన్ స్విచ్ ప్రో%ి% ఇప్పుడు తాజాగా అతిపెద్ద క్రిప్టో ట్రేడింగ్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ట్రేడింగ్ లో అద్భుతమైన అనుభవం కలిగిన వ్యాపారులు ఇందులో పాల్గొనవచ్చు. బంపర్ ప్రైజ్ గా రూ.1 కోటి రూపాయల్ని వారు గెల్చుకోవచ్చు. అంతేకాకుండా వారు తమ ర్యాంకింగ్‌ను పెంచుకునేందుకు తమ నైపుణ్యాన్ని ఇక్కడ ఉపయోగించుకోవచ్చు. తద్వారా అత్యధిక నైపుణ్యం కలిగిన వాళ్లు విజేతలుగా నిలుస్తారు. ఈ పోటీలో గెలిచేందుకు కచ్చితంగా కొన్ని పాటించాలి. ఈ పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా కాయిన్ స్విచ్ ప్రో ప్లాట్‌ఫారమ్‌లో చురుకుగా వ్యాపారం చేసి ఉండాలి.

అంబేద్కర్ దార్శనికతే మార్గం

దేశంలో వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగానికి పరిష్కారాలు

- ఆయన విధానాలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు : మేధావులు, సామాజికవేత్తల ఆందోళన



న్యూఢిల్లీ : మోడీ పాలనలో అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు దేశంలోని ప్రతి రంగాన్నీ తీవ్రంగా ప్రభావితం చేసింది. ఆ రంగాలపై ఆధారపడేవారి జీవనోపాధిని దెబ్బ తీసింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇది దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి వెళ్లేందుకు కారణమైందని నిపుణులు, మేధావులు అంటున్నారు. ఇలా ప్రతికూలంగా ప్రభావితమై రంగాల్లో వ్యవసాయమూ ఉన్నది. మోడీ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి నిరుద్యోగులుగా మారిన, మారుతున్న యువత కూడా కష్టాలపాలవుతున్నది. దేశంలో వ్యవసాయం సంక్షోభానికి, నిరుద్యోగ సమస్యకు మోడీ సర్కారు, అది అవలంభించిన విధానాలే కారణమని విశ్లేషకులు అంటున్నారు.

దేశంలో లక్షలాది మంది రైతులు మోడీ సర్కారుపై ఆగ్రహంతో ఉన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వారు నిరసిస్తున్నారు. పంటలకు కనీస ధర హామీని అన్నదాతలు వినిపించే ప్రధాన డిమాండ్లలో ఒకటి. కానీ, మోడీ సర్కారు మాత్రం రైతన్నల మాట వినటం లేదని మేధావులు, సామాజిక కార్యకర్తలు అంటున్నారు. ఇక ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన మోడీపై నిరుద్యోగ యువత చాలా ఆగ్రహంతో ఉన్నది. మరో మూడ్రోజుల్లో దేశంలో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. అయితే, ఈ ఎన్నికల్లో అన్నదాత, యువత నుంచి బీజేపీ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తాకనున్నదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అయితే, ఇలాంటి సమస్యలకు అంబేద్కర్ దార్శనికతే అసలైన పరిష్కార మార్గాలను చూపిస్తుందని నిపుణులు, మేధావులు అంటున్నారు. ఆర్థికవేత్తగా అంబేద్కర్ దృక్పథం చాలా విలువైనదనీ, పరిష్కార మార్గాలను కోరుకునేవారెవరైనా దీనిపై అధ్యయనం చేయాలని వారు సూచిస్తున్నారు. అయితే, సంఘ్ భావజాలంతో పని చేసే బీజేపీ నుంచి అది ఆశించటం అత్యాశే అవుతుందని చెప్తున్నారు. రాజ్యాంగాన్ని మార్చబోమని మోడీ హామీలు ఇస్తున్నా.. వచ్చే ఎన్నికల్లో ఒకవేళ బీజేపీ వీలైనన్ని ఎక్కువ సీట్లతో కేంద్రంలో అధికారంలో ఉంటే వివాదాస్పద సవరణలు, చట్టాలు, నిర్ణయాలు తప్పక ఉంటాయని దేశ ప్రజలను మేధావులు హెచ్చరిస్తున్నారు. 1918 నాటికి జర్నల్ ఆఫ్ ఇండియన్ ఎకానమీలో అంబేద్కర్ భారత్‌లోని చెల్లాచెదురుగా ఉన్న, చిన్న పొలాలలో పనిలేకుండా ఉన్న కార్మికుల సమస్యపై సున్నితంగా ప్రస్తావించారనీ, కార్మిక ఆధారిత పారిశ్రామికీకరణను ప్రతిపాదించారని గుర్తు చేస్తున్నారు. దీని ద్వారా భారతదేశ వ్యవసాయ సమస్యకు చక్కని పరిష్కారం లభిస్తుందని చెప్తున్నారు. కార్మిక ఆధారిత పారిశ్రామిక కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా.. వ్యవసాయ కార్మికులను ఆర్థికంగా పరిపుష్టం చేస్తుందని మేధావులు చెప్తున్నారు. ఈ వాదన 1954లో నోబెల్ ప్రైజ్-గెలుచుకున్న ఆర్థికవేత్త ఆర్థర్ లూయిస్ అభివృద్ధి చేసిన ద్వంద్వ రంగ నమూనాను పోలి ఉంటుందని అంటున్నారు. ఇటు నిరుద్యోగం అంశం విషయంలోనూ ఆయన ప్రతిపాదించిన ఉద్యోగాల-కేంద్రీకృత జాతీయ పారిశ్రామిక విధానం భారత్‌లో నిర్లక్ష్యం చేయబడిందని మేధావులు గుర్తు చేస్తున్నారు. యూఎస్, బ్రెజిల్ వంటి ఇతర దేశాల్లోని నగరాల్లో మాత్రం అంబేద్కర్ విధానం కనిపిస్తున్నదని అంటున్నారు.



సామాజిక నిబంధనలు, ఆర్థిక నిర్మాణాలు శ్రమను వెలికితీయటం, వనరుల పంపిణీని ఎలా నిర్దేశిస్తాయనే దానిపై అంబేద్కర్‌కు లోతైన అవగాహన ఉన్నది. కుల వ్యవస్థ అనేది "కార్మికుల విభజన" అని, కేవలం శ్రమ విభజన మాత్రమే కాదని కుల నిర్మూలనలో అంబేద్కర్ వాదనను నిపుణులు గుర్తు చేస్తున్నారు. పరిశ్రమ, వ్యవసాయం కోసం అంబేద్కర్ విధానాలు కార్మిక హక్కుల హక్కులను పరిరక్షిస్తాయని అంటున్నారు. ఆయన 1942-46 నుంచి బ్రిటిష్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కార్మిక సభ్యునిగా పరిశ్రమ, వ్యవసాయం రెండింటిలోనూ కనీస వేతనం, తగ్గిన పని గంటలు, ప్రసూతి ప్రయోజనాలు, కార్మికుల పరిహారం, సామాజిక భద్రతా ప్రయోజనాలకు సంబంధించిన బిల్లులను పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. "ప్రభుత్వ నియంత్రణలో సామూహిక పొలాల రూపంలో సాగు చేయబడిన భూమితో వ్యవసాయాన్ని రాష్ట్ర పరిశ్రమగా అంబేద్కర్ ఊహించారు. అణగారిన కులాలు, మహిళల స్థితిగతులను మెరుగుపరచటానికి ఆయన జీవితకాల నిబద్ధతను పరిగణనలోకి తీసుకోవడంలో ఆశ్చర్యం లేదు. ముఖ్యంగా, ఇది సాధించదగినది" అని మేధావులు, సామాజికవేత్తలు అంటున్నారు. కేరళలో మహిళల నేతృత్వంలోని కుటుంబశ్రీ వ్యవసాయ సముదాయాల విజయంలో అది స్పష్టమైందని చెప్తున్నారు. అణగారిన మహిళలకు భూమి, క్రెడిట్‌ను గుర్తించటం, సులభతరం చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం చురుకైన పాత్ర పోషించిందని పరిశోధనలు చెప్తున్నాయని అంటున్నారు. అట్టడుగు వర్గాలకు ఎక్కువ యాజమాన్యం, వనరుల నియంత్రణ కోసం అంబేద్కర్ వాదించారని చెప్తున్నారు.

"మన సామాజిక, ఆర్థిక జీవితంలో సమానత్వాన్ని ఎంతకాలం నిరాకరిస్తాము? మనం దానిని చాలా కాలం పాటు నిరాకరిస్తే.. మన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేయటం ద్వారానే మనం అలా చేస్తాం" అని అంబేద్కర్ రాజ్యాంగ అసెంబ్లీలో చేసిన ప్రసిద్ధ ప్రసంగాన్ని రాజకీయ విశ్లేషకులు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గుర్తు చేసుకుంటున్నారు. భారత్ ప్రస్తుతం ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయినప్పటికీ.. దేశ రైతులలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. క్షీణించిన నేల, నీటి కొరత, అనిశ్చిత వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవటంలో పోరాడుతూ.. దాదాపు సగం వ్యవసాయ కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ఆలోచనలను ఆది నుంచీ ప్రభుత్వాలు ఆదరించలేదనీ, ఒకవేళ ఆయన ఆశయాలనే పాటించి ఉంటే.. భారత్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు చక్కటి పరిష్కారం దొరికేదని సామాజికవేత్తలు, మేధావులు సూచిస్తున్నారు.

కేసీఆర్ మీద కోపంతో అంబేద్కర్‌ను అవమానించిన రేవంత్‌రెడ్డి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టామనీ, పక్కనే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టుకున్నామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ మీద కోపంతోనే అంబేద్కర్ పెద్ద విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు నివాళులర్పించలేదని అన్నారు. ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు వెళ్లకుండా స్మృతి వనానికి తాళాలు వేశారని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను అనాథను చేశారని విమర్శించారు. కేసీఆర్ పెట్టారన్న అక్కసుతో ఇలా వ్యవహరిస్తారా?అని ప్రశ్నించారు. కేసీఆర్ కట్టిన వాటిపట్ల వ్యతిరేకత ఉంటే సచివాలయంలో కూర్చోవడం మానేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ నుంచి తాగునీరు ఇవ్వకుండా మరో వ్యవస్థతో ఇవ్వాలని కోరారు. అనాది నుంచి కాంగ్రెస్‌కు అంబేద్కర్ మీద గౌరవం లేదన్నారు. ఆయన పోటీ చేస్తే కాంగ్రెస్ ఓడించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదని చెప్పారు. వీపీ సింగ్ హయాంలో భారతరత్న ప్రకటించారని అన్నారు. అంబేద్కర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని, పౌరులను అవమానించడమేనని చెప్పారు. కాంగ్రెస్ వ్యవహరించిన తీరు పట్ల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పాలనను గాలికొదిలేసి కాంగ్రెస్ నేతలు కండువాలు కప్పడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. యాసంగి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తారా? లేదా? స్పష్టం చేయాలని కోరారు. పంటలు ఎండుతుంటే ఐపీఎల్ మ్యాచులకు వెళ్తారా?అని ప్రశ్నించారు.



మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి

క్షమాపణ చెప్పాలి : మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన సీఎం రేవంత్... ఆ మాటను తప్పారనీ, అందువల్ల ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఇదే అంశంపై ట్వీట్ చేశారు. రుణమాఫీ కోసం బీఆర్ఎస్ చేస్తున్న పోరాటానికి భయపడే రేవంత్ నారాయణ పేటలో రుణమాఫీపై ప్రకటన చేశారని చెప్పారు. ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, పెన్షన్లను రూ.4 వేలకు పెంపు తదితర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు. ఓడిపోతామనే భయంతోనే హస్తం పార్టీ కొత్త హామీలను ఇస్తున్నదని విమర్శించారు

రంజిత్ రెడ్డి మోసగాళ్లకు మోసగాడు : జీవన్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మోసగాళ్లకు మోసగాడని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రంజిత్ రెడ్డి అవినీతి చరిత్ర పెద్దదని తెలిపారు. కోడిగుడ్లు అమ్ముకునే బ్రాయిలర్ రంజిత్ రెడ్డీ చేవెళ్ల నియోజకవర్గంలో వేల ఎకరాలు అక్రమంగా ఆక్రమించారని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాలోని ధర్మాజీపేట సర్వే నంబర్ 591 లో 14 ఎకరాల 44 గుంటల అసైన్డ్ భూమిని బ్యాంక్‌లో తనఖా పెట్టి చట్ట విరుద్ధంగా రూ.233 కోట్లను అప్పు తెచ్చుకున్న మోసపూరిత చరిత్ర రంజిత్ రెడ్డిదని తెలిపారు. బండ్ల గణేశ్ భూమిని కూడా రంజిత్ రెడ్డే లాక్కున్నారని చెప్పారు. పుప్పాలగూడ సర్వే నంబర్ 341లో కోటి నలభై నాలుగు లక్షల చదరపు గజాల మేర అక్రమ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు.కాందిశీకుల భూమి, అసైన్డ్ భూముల్లో బహుళ అంతస్థుల భవనాలు కడుతున్నారని చెప్పారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జితేందర్ రెడ్డి వియ్యంకుడు సుదర్శన్ రెడ్డి, రంజిత్ రెడ్డి వెస్టర్న్ కన్‌స్ట్రక్షన్‌లో భాగస్వామి అని తెలిపారు. దాని వైపు చూడకుండా ఉండేదుకే రంజిత్ రెడ్డి.... కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వివరించారు. అవినీతి పరుడైన రంజిత్ రెడ్డిని ఓడించాలని ఆయన ప్రజలను కోరారు.

బీజేపీ మ్యానిఫెస్టోను ఎందుకు తగలబెట్టకూడదు?

వికలాంగుల సంక్షేమంపై మోడీ భస్మాసుర హస్తం : ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగుల సంక్షేమంపై భస్మాసుర హస్తాన్ని ప్రదర్శించిన బీజేపీ మ్యానిఫెస్టోను ఎందుకు తగలబెట్టకూడదు? అని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మెన్, ముత్తినేని వీరయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో వికలాంగుల సంక్షేమానికీ, రాజకీయ ఎదుగుదలకు, హక్కుల సంరక్షణకు దివ్యమైన ఔషధమని ఆయన అభివర్ణించారు.

వికలాంగులేపై వివక్షతను తొలగించేందుకు ఆర్టికల్ 15, 16 సవరణ, ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ సర్కారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించినట్టుగానే దేశవ్యాప్తంగా అమలు, బెయిలీ స్క్రిప్ట్, సైన్ లాంగ్వేజ్‌లను అధికారిక భాషలుగా గుర్తింపు, వికలాంగుల హక్కుల చట్టం - 2016 సంపూర్ణంగా అమలు, ప్రయివేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో జీవన భద్రత, సంరక్షణకు అవసరమైన పథకాల అమలు, వికలాంగులకు మెరుగైన విద్య, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రత్యేక విద్య కోసం పరిశోధనా సంస్థల ఏర్పాటుకు హామీలిచ్చిందని తెలిపారు. వాటికి బీజేపీ మొండి చేయి చూపించిందని విమర్శించారు. పదేండ్ల పాటు అనేక రకాలుగా వికలాంగులకు అన్యాయం చేసిందని తెలిపారు. వికలాంగులకు తీరని అన్యాయం చేసిన బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం విజయ సంకల్ప యాత్ర-2 పేరిట రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయనున్నట్టు తెలిపారు. పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రేవంత్ సర్కార్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోషియేట్ అధ్యక్షులు కోట మల్లికార్జున్ రావు, గ్రేటర్ హైద్రాబాద్ వికలాంగుల విభాగం అధ్యక్షులు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-హైదరాబాద్



దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనంజయులు, గౌరవ అతిథిగా ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పి.కిషోర్ బాబు హాజరయ్యారు. ఇందులో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన అధిపతులు, ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ, ఓ.బీ.సీ సంఘాలతోపాటు గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నుంచి సీనియర్ నాయకులు వచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.ధనంజయులు మాట్లాడుతూ భారతీయులను విద్యా సామాజిక సంస్కరణల ద్వారా వారిలోని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రేరేపించడం బాబాసాహెబ్ గొప్పతనమన్నారు. భారతీయులంతా కులం, మతం, ప్రాంతాలకు అతీతం గా అంబేద్కర్ గొప్ప వారసత్వానికి వారసులని అన్నారు. సభను ఉద్దేశించి పి.కిషోర్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి దఢత్వానికి, ప్రతిభకు, అచంచలమైన అంకిత భావానికి గొప్ప నిదర్శనమన్నారు. భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పిగా, భారత పౌరులందరికీ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కల్పించారని చెప్పారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన అవిశ్రాంతమైన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గుర్తు చేశారు.

నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్

సంస్మరణ సభలో సీనియర్ ఐపీఎస్‌లు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన ఐపీఎస్ అధికారి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీపీ రాజీవ్ రతన్ అని సీనియర్ ఐపీఎస్ అధికారులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్‌రతన్ సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ మాట్లాడుతూ.. రాజీవ్ రతన్ ఇంత ఆకస్మికంగా మరణిస్తాడని తాను ఊహించలేదనీ,ఆయన ఐపీఎస్ అధికారిగా పోలీసు శాఖ ద్వారా ప్రజలకందించన సేవలు ఎన్నటికీ మరవలేమని అన్నారు. ముఖ్యంగా, పోలీసు శాఖలోని ఏ విభాగంలో పని చేసినా.. ఆ విభాగం పనితీరును మెరుగుపర్చటానికి పలు సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. చివరిగా, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా కాళేశ్వరంను సందర్శించి, అక్కడ ఎలాంటి అవకతవకలు జరిగాయనే విషయమై ప్రభుత్వానికి నివేదికను సమర్పించారని ఆయన అన్నారు. జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. రాజీవ్ రతన్ నిజాయితీ, చిత్తశుద్ధి కలిగిన అధికారే గాక.. తాను విధి నిర్వహణ చేస్తున్న విభాగానికి వంద శాతం న్యాయం చేకూర్చే అధికారిగా కొనియాడారు.పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రమేశ్ మాట్లాడుతూ.. గతంలో ఈ విభాగం ఎండీగా పని చేసిన రాజీవ్ రతన్ పలు నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వానికి ఆర్థిక దుబారా లేకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన అన్నారు. ఈ విభాగంలో పని చేసిన ఇంజినీర్లకు చక్కటి దిశానిర్దేశం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పోలీసు అధికారులతో పాటు పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది రాజీవ్ రతన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రపంచ లా స్కూల్ లో జేజిఎల్ఎస్‌కి 72వ ర్యాంకింగ్

నవతెలంగాణ - హైదరాబాద్

ఒక అపూర్వమైన సాధన మరియు గుర్తింపులో, ఓ.పి. జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయములోని జిందాల్ గ్లోబల్ లా స్కూల్ వరుసగా 5వ సంవత్సరము కూడా భారతదేశములోనే నం.1 లా స్కూల్ గా శ్రేణీకరించ బడింది మరియు ప్రపంచము- లో 72వ ర్యాంకులో నిలుపబడింది. దీనితో ఇది ప్రపంచము- లోనే ఉత్తమ 100 లా స్కూల్స్ లో ఒకటి అయ్యింది. గత సంవత్సరపు 84వ ర్యాంకు నుండి ఈ సంవత్సరం జిందాల్ గ్లోబల్ లా స్కూల్ 72వ ర్యాంకుకు వచ్చింది, ఇది 12 ర్యాంకుల వృద్ధి పథం చూపుతుంది! ఈ సంవత్సరానికి ర్యాంకులను అందిచుటకు, క్యూఎస్ ఇంచుమించు 5,000 సంస్థల కీర్తిప్రతిష్ఠలు మరియు పరిశోధన ఫలితాలను విశ్లేషించింది. ఈ సమూహము నుండి, 55 సబ్జెక్ట్స్ మరియు 5 బోర్డ్ సబ్జెక్ట్ రంగాలలో 1,561 ర్యాంకులు అందించబడ్డాయి, తద్వారా 19,100 పైగా ఎంట్రీలు సృష్టించబడ్డాయి. ఈ అంకెలు సబ్జెక్ట్ ర్యాంకింగ్స్ ఉత్పత్తి చేయుటకు క్యూఎస్ చేపట్టే ఈ చర్య వెనుక స్థాయి మరియు సమగ్రతలను ప్రతిబింబిస్తాయి. సబ్జెక్ట్ ప్రకారం సంస్థలను ర్యాంక్ చేయటానికి, క్యూఎస్ విద్యాసంబంధమైన కీర్తిప్రతిష్ఠలుబీ యజమాని కీర్తిప్రతిష్ఠలుబీ పరిశోధన అనులేఖనాలుబీ సంస్థ యొక్క స్కాలర్లచే ప్రచురించబడే పని యొక్క ప్రభావము మరియు నాణ్యత యొక్క స్థిరత్వాన్ని కొలవటానికి ప్రయత్నించే హెచ్-ఇండెక్స్ మరియు స్థిరమైన పరిశోధన సహకారాలను ఏర్పరచే సామర్థ్యాల కొలమానము అయిన ఇంటర్నేషనల్ రిసెర్చ్ నెట్వర్క్ (ఐఆర్ఎన్) లను పరిగణిస్తుంది. ఓ.పి. జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయము వ్యవస్థాపక కులపతి నవీన్ జిందాల్ మాట్లాడుతూ, "ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయము ర్యాంకింగ్స్ లో దేశములోనే ఉత్తమ లా స్కూల్ గా జేజిఎల్ఎస్ గుర్తించబడిన స్థిరత్వము నిజానికి భారతదేశములో ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే తన లక్ష్యము నుండి ఎప్పు డు చెదరలేదు అనే అంశాన్ని సూచిస్తుంది. తన ఉనికి కేవ లం ఒక దశాబ్దములో భారతదేశపు నం. 1 లా స్కూల్ గా జేజిఎల్ఎస్ యొక్క ఆవిర్భావము దేశములోని యువతలో నాణ్యమైన విద్య కొరకు తృష్ణను కూడా సూచిస్తుంది. వారి ఆకాంక్షలను పూర్తి చేయడములో జేజిఎల్ఎస్ విజ యం సాధించడము నాకెంతో గర్వ కారణము. జేజిఎల్ఎస్ గత అయిదు సంవ త్స రాలుగా భారతదేశము నం.1 స్థానాన్ని నిలబెట్టుకుంది అనే విషయాని కి నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. న్యాయ విద్యాభ్యాసము యొక్క బార్ ను పెంచడములో ధృఢంగా ఉండుటకు జేజియూ యొక్క ఫాకల్టి మరియు సిబ్బంది అంకితభావం మాకు ప్రేరణ కలిగిస్తుందని నేను విశ్వసిస్తున్నాను.